# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
9-7-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 107

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఈ ఉచిత పథకాలు ఎవరడిగారు?

- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతపై హైకోర్టు సందేహాలు
- శాసనసభ ఆమోదం లేకుండా ప్రజాధనం పంపిణీపై ప్రభుత్వానికి ప్రశ్నలు
- ఉద్యోగుల జీతాలు, బిల్లులు పెండింగ్‌లో ఉండగా ఉచితాలపై ఆగ్రహం
- నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం



## వివరణ ఎందుకు ఇస్తా?: కొండా సురేఖ ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించిన కడియం శ్రీహరి


- తన దేవాదాయ శాఖలో శ్రీహరి సమీక్ష నిర్వహించారంటూ సురేఖ ఫిర్యాదు
- చర్యలు తీసుకోవాలంటూ రేవంత్ ను కోరిన వైనం
- తానెప్పుడూ ప్రోటోకాల్‌కు లోబడే పని చేస్తానన్న శ్రీహరి
- అధికారులతో తాను సమీక్ష నిర్వహించలేదని వెల్లడి
- ఆలయాల సమస్యల గురించి మాత్రమే అధికారులను కలిశానన్న శ్రీహరి



## పవన్ వీరాభిమాని నిరంజన్ మృతి



- పవన్ కల్యాణ్ వీరాభిమాని ద పొనుగంటి నిరంజన్ కన్నుమూత
- అరుదైన జన్యు వ్యాధితో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- నిరంజన్ మృతిపై డిప్యూటీ సీఎం పవన్ తీవ్ర దిగ్భ్రాంతి
- వీడియో కాల్ ద్వారా కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చిన సోనూసూద్



## నాకు మంత్రి పదవి ఇవ్వండి.. నీళ్లు తెచ్చి చూపిస్తా: హరీశ్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్
- 3 నెలలు మంత్రి పదవి ఇస్తే కాళేశ్వరం నీళ్లు తెస్తానన్న హరీశ్
- విఫలమైతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని ప్రకటన
- తుమ్మిడిహట్టి ప్రాజెక్టులో కాంగ్రెస్ అవినీతికి పాల్పడిందని ఆరోపణ

కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. తనకు మూడు నెలల పాటు నీటిపారుదల శాఖ బాధ్యతలు అప్పగిస్తే, కన్నెపల్లి పంపుహౌస్ మోటార్లను ఆన్ చేసి ఎల్లంపల్లికి నీటిని తరలిస్తానని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ ఈ ప్రక్రియలో విఫలమైతే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సంచలన ప్రకటన చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ-కెనడా భాగస్వామ్యానికి కొత్త ఊపు

- సీఎంతో కెనడా హైకమిషనర్ భేటీ
- పెట్టుబడులపై విస్తృత చర్చలు
- హరిత అభివృద్ధికి సహకారం
- మెట్రో, మూసీపై చర్చ
- కెనడా పర్యటనకు ఆహ్వానం
- రైజింగ్ సమ్మిట్‌కు ఆహ్వానం



హైదరాబాద్: తెలంగాణ--కెనడా మధ్య పెట్టుబడులు, వాణిజ్యం, ఆవిష్కరణల రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, భారత్‌లోని కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్ మధ్య విస్తృతంగా చర్చలు జరిగాయి. బుధవారం జరిగిన మర్యాదపూర్వక భేటీలో రాష్ట్ర అభివృద్ధి ప్రాధాన్యతలు, భవిష్యత్ సహకార అవకాశాలపై ఇరువురు అభిప్రాయాలు పంచుకున్నారు. రాష్ట్రంలో సౌర విద్యుదుత్పత్తి, హరిత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కెనడా సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. తెలంగాణను ప్రపంచస్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. కెనడాకు చెందిన విశ్వవిద్యాలయాలు కూడా హైదరాబాద్‌లో మల్టీ యూనివర్సిటీ క్యాంపస్‌ల ఏర్పాటును పరిశీలించాలని ఆహ్వానించారు. తెలంగాణ పెట్టుబడులు, పరిశ్రమలకు అనుకూలమైన గమ్యస్థానంగా ఎదుగుతోందని పేర్కొన్న రేవంత్‌రెడ్డి, డిసెంబర్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో సదస్సుకు కెనడా కంపెనీలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం కెనడా పర్యటనకు రావాలని క్రిస్ కూటర్ ఆహ్వానించారు. మూసీ పునరుజ్జీవం, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుల్లో కెనడా భాగస్వామ్య అవకాశాలపై కూడా చర్చలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు కెనడా అన్ని విధాలుగా సహకరిస్తుందని క్రిస్ కూటర్ హామీ ఇచ్చారు. తెలంగాణ--కెనడా మధ్య పారిశ్రామిక, ఆర్థిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని పేర్కొంటూ, ఫిరాన్ టెక్నాలజీ గ్రూప్ హైదరాబాద్‌లో తయారీ యూనిట్ ఏర్పాటు నిర్ణయం, సీఐబీసీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభం వంటి పరిణామాలు రాష్ట్రంపై కెనడా సంస్థల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. అలాగే సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ సంస్థ హైదరాబాద్‌కు చెందిన కంట్రోల్‌ఎస్ డేటా సెంటర్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుని ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడికి ముందుకు రావడం కూడా అదే నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.

(మిగతా 2వ పేజీలో)




## 'మీరు ఇవ్వలేదు.. మేమే కొట్లాడి తెచ్చుకున్నాం'.. కిషన్‌రెడ్డిపై భట్టి ఫైర్

- తాడిచెర్ల-2పై భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు
- కొత్త కేటాయింపు కాదన్న డిప్యూటీ సీఎం
- 2013లోనే యూపీఏ సింగరేణికి కేటాయించిందని వెల్లడి
- మైనింగ్ లీజు అనుమతులు ఆలస్యమయ్యాయని విమర్శ
- అన్ని సింగరేణి గనులు సంస్థకే ఇవ్వాలని డిమాండ్

తెలంగాణలో తాడిచెర్ల-2 కోల్ బ్లాక్ అంశం రాజకీయంగా వేడెక్కింది. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వేలం లేకుండానే ఈ బొగ్గు గనిని సింగరేణికి కేటాయించిందన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గట్టి కౌంటర్ ఇచ్చారు. ఇది కొత్త కేటాయింపు కాదని, రాష్ట్ర ప్రభుత్వం పోరాడి అనుమతులు తెచ్చుకుందని పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క.. తాడిచెర్ల-2 బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం సంతోషకరమేనని చెప్పారు. అయితే ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వాస్తవాలను దాస్తున్నారని ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తాడిచెర్ల-2 బొగ్గు గనిని 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని భట్టి తెలిపారు. అలాంటప్పుడు

(మిగతా 2వ పేజీలో)

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై భారత్ ఆందోళన..

- సంయమనం పాటించాలని పిలుపు
- చర్చలతో సమస్య పరిష్కరించుకోవాలని హితవు
- పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన
- అంతర్జాతీయ వాణిజ్యానికి ముప్పు కలిగించొద్దని విన్నపం
- దౌత్యా మార్గాన్నే ఆశ్రయించాలని పిలుపు





### టీసీ కోసం వస్తే వేధింపులు..

## ప్రిన్సిపాల్ జననాంగాన్ని కొరికిన విద్యార్థి!

- నాగర్‌కర్నూల్ పీజీ కాలేజీ ప్రిన్సిపాల్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు
- టీసీ కోసం వస్తే లైంగిక దాడికి యత్నించారని విద్యార్థి ఫిర్యాదు
- దాడి నుంచి తప్పించుకునేందుకు ప్రిన్సిపాల్ జననాంగాన్ని కొరికిన విద్యార్థి
- ప్రిన్సిపాల్‌ను అరెస్ట్ చేయాలంటూ విద్యార్థి సంఘాల ఆందోళన
- ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు

# ఇరాన్ నన్ను హత్య చేయాలని చూస్తోంది: ట్రంప్ సంచలన ఆరోపణలు

- ఇరాన్ మొదటి టార్గెట్ తానేనన్న ట్రంప్
- 47 ఏళ్లుగా ఇరాన్ వైఖరి మారలేదన్న అమెరికా అధ్యక్షుడు
- ప్రస్తుత నాయకత్వం కాస్త హేతుబద్ధంగా ఉందని వ్యాఖ్య
- ఇరాన్‌పై మళ్లీ దాడులు చేస్తామని హెచ్చరిక
- చర్చలు జరిపి సమయం వృథా అని వ్యాఖ్య



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తనను హత్య చేసేందుకు కుట్ర పన్నే అవకాశం ఉందని, తాను వారి 'నంబర్-1 టార్గెట్'నని అన్నారు. అంకారాలో జరుగుతున్న నాటో సదస్సు సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. గత 47 ఏళ్లుగా ఇరాన్ అదే విధమైన వైఖరిని

(మిగతా 2వ పేజీలో)

## బుసాన్‌లో స్మార్ట్ షూ ఫ్యాక్టరీని సందర్శించిన లోకేశ్..

దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ బుసాన్‌లోని ప్రముఖ షూఅల్స్ ఫ్యాక్టరీని సందర్శించారు. మెడికల్ డివైస్ సర్టిఫైడ్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్‌ను తయారు చేస్తున్న ఈ సంస్థలో అధునాతన సాంకేతికతతో బూట్ల తయారీ విధానాన్ని పరిశీలించారు. రక్త ప్రసరణను మెరుగుపరచడం, కండరాల అలసటను తగ్గించడం కోసం మాగ్నెటిక్ జనరేటర్లు, ప్రత్యేక చిప్‌లతో బూట్లను తయారు చేసే విధానాన్ని లోకేశ్ ఆసక్తిగా తిలకించారు. నడకలో అసౌకర్యాన్ని తగ్గించి పాదాలను ఆరోగ్యంగా ఉంచేందుకు మెడిచియో వైబ్రేషన్ చిప్‌లను బూట్లలో అమర్చే ప్రక్రియను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా షూఅల్స్ ప్రతినిధులు తమ ఉత్పత్తుల ప్రత్యేకతను వివరించారు. మాగ్నెటిక్ థెరపీ, షాక్ అబ్జార్ప్షన్, కూలింగ్ సోల్స్, యాంటీ బ్యాక్టీరియల్ మెటీరియల్స్‌ను కలిపి ఎంఎఫ్‌డీఎస్ సర్టిఫైడ్ మెడికల్ ఫుట్‌వేర్‌ను తయారు



చేస్తున్నట్లు తెలిపారు. సియోల్ నేషనల్ యూనివర్సిటీ, ఈవా ఉమెన్స్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌తో కలిసి ఏఐ ఆధారిత స్మార్ట్ మెడికల్ ఫుట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. థెరపిటిక్ షూను చేతితో తయారు చేయడంతో పాటు స్మార్ట్ హెల్త్‌కేర్, నొప్పి నివారణకు ఉపయోగపడే ఎర్గోనమిక్ డిజైన్‌ను వైద్య సాంకేతికతతో కలిపి రూపొందిస్తున్నట్లు వివరించారు. మెడికల్, ఎర్గోనమిక్ టెక్నాలజీల్లో తమకు పేటెంట్లు ఉన్నాయని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. పాదాల్లో గాలి ప్రసరణ సులభంగా జరిగేలా ఇన్వెన్షియో కూలర్ సిస్టమ్‌ను ఉపయోగిస్తున్నామని చెప్పారు. దీంతో పాదాలు చల్లగా ఉండటంతో పాటు దుర్వాసన సమస్య కూడా తగ్గుతుందని వివరించారు.

# ఈ ఉచిత పథకాలు
# ఎవరడిగారు? :: తెలంగాణ సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతపై హైకోర్టు తీవ్ర సందేహాలను వ్యక్తం చేసింది. శాసనసభ ఆమోదం లేకుండా కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల (జీవోల) ద్వారా ఈ పథకాలను ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించింది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ పథకాలను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ బుధవారం విచారించారు. చట్టసభ ఆమోదం లేకుండా ప్రజాధనాన్ని పంపిణీ చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 245, 246లకు విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఈ పథకాలకు సంబంధించి జారీ చేసిన 8 జీవోలను రద్దు చేయాలని కోరారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తి ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఉద్యోగులకు జీతాలు ఆలస్యమవుతున్నాయి, కాంట్రాక్టర్ల బిల్లులు, భూసేకరణ పరిహారం వంటివి పెండింగ్‌లో ఉన్నాయి, నిధుల కోసం ప్రభుత్వ భూములను విక్రయిస్తున్నారు. మరోవైపు రాష్ట్రం అప్పుల్లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఉచిత పథకాలను ఎవరు అడిగారు?" అని కోర్టు ఘాటుగా ప్రశ్నించింది. ప్రభుత్వం వద్ద అదనపు నిధులు ఉంటే ఉచితాలు ఇవ్వవచ్చని, కానీ చెల్లింపుల విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రాధాన్యత ఉండాలని హితవు పలికింది. 2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద ఇప్పటివరకు రూ.13,484 కోట్లు ఖర్చు చేశారని, కాగ్ నివేదికల ప్రకారం సుమారు రూ.90 కోట్లు అనర్హులకు అందాయని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ తరఫున వాదనలు వినిపించిన అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకే ఈ పథకాలు అమలు చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఇరుపక్షాల వాదనల అనంతరం, నాలుగు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది. అయితే, ఈ పథకాలపై తక్షణ స్టే ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది.

# టీసీ కోసం వస్తే వేధింపులు.. ప్రిన్సిపాల్ జననాంగాన్ని కొరికిన విద్యార్థి!

**నాగర్‌కర్నూల్ పీజీ కాలేజీ ప్రిన్సిపాల్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు**

**టీసీ కోసం వస్తే లైంగిక దాడికి యత్నించారని విద్యార్థి ఫిర్యాదు**

**దాడి నుంచి తప్పించుకునేందుకు ప్రిన్సిపాల్ జననాంగాన్ని కొరికిన విద్యార్థి**

**ప్రిన్సిపాల్‌ను అరెస్ట్ చేయాలంటూ విద్యార్థి సంఘాల ఆందోళన**

**ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు**

నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లోని ప్రభుత్వ పీజీ కళాశాలలో ఓ విస్మయకర ఘటన వెలుగులోకి వచ్చింది. టీసీ (బదిలీ ధృవీకరణ పత్రం) కోసం వచ్చిన ఓ విద్యార్థిపై లైంగిక దాడికి యత్నించిన ప్రిన్సిపాల్‌పై సదరు విద్యార్థి ప్రతిఘటించాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే, జగిత్యాల జిల్లాకు చెందిన ఓ విద్యార్థి కొల్లాపూర్ పీజీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. తన చదువుకు సంబంధించిన టీసీ కావాలని కోరగా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మార్క్ పోలోనీస్ లైంగికంగా సహకరించాలని సదరు విద్యార్థిని వేధించడం ప్రారంభించాడు. ఈ క్రమంలో జులై 7వ తేదీ రాత్రి ప్రిన్సిపాల్ తన నివాసానికి విద్యార్థిని పిలిపించి, లైంగిక దాడికి యత్నించాడు. ఆయన బారి నుంచి తప్పించుకునే క్రమంలో విద్యార్థి ప్రతిఘటించి, ప్రిన్సిపాల్ జననాంగాలను కొరికి గాయపరిచాడు. దీంతో తీవ్ర రక్తస్రావమైన ప్రిన్సిపాల్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటన అనంతరం బాధితుడు తన స్నేహితుల సాయంతో కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఘటన జరుగుతున్న సమయంలో తన స్నేహితులు వెలుపల ఉండి వీడియో



తీశారని విద్యార్థి పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న ప్రిన్సిపాల్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటనపై ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ విద్యార్థి సంఘాలు కళాశాల వద్ద ఆందోళనకు దిగాయి. నిందితుడైన ప్రిన్సిపాల్‌ను తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశాయి. విషయం తెలుసుకున్న పాలమూరు విశ్వవిద్యాలయ అధికారులు కళాశాలను సందర్శించి విచారణ చేపట్టారు. బాధ్యుడైన ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఉదంతంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై భారత్ ఆందోళన.. సంయమనం పాటించాలని పిలుపు

**చర్చలతో సమస్య పరిష్కరించుకోవాలని హితవు**

**పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన**

**అంతర్జాతీయ వాణిజ్యానికి ముప్పు కలిగించొద్దని విన్నపం**

**దౌత్యా మార్గాన్నే ఆశ్రయించాలని పిలుపు**




పశ్చిమాసియాలో తాజా ఉద్రిక్త పరిస్థితులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ జలమార్గాల మీదుగా వెళ్తున్న వాణిజ్య నౌకలపై దాడులు జరగడం, ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరగడం శాంతి, భద్రత, స్థిరత్వానికి ముప్పుగా మారుతాయని విదేశాంగ శాఖ పేర్కొంది. అన్ని పక్షాలు సంయమనం పాటించి ఉద్రిక్తతలను తగ్గించాలని సూచించింది. పౌరుల భద్రతతో పాటు ఇంధన సరఫరా, వాణిజ్య కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని కోరింది. శాశ్వత పరిష్కారం కోసం మళ్లీ చర్చలు, దౌత్య మార్గాన్నే ఆశ్రయించాలని పిలుపునిచ్చింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ దాదాపు ముగిసిందని వ్యాఖ్యానించిన నేపథ్యంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఇరాన్‌పై మరోసారి సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే మరిన్ని చర్యలు తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకలపై దాడులకు ప్రతిస్పందనగానే అమెరికా తాజా దాడులు చేపట్టిందని తెలిపారు. ఈ పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఆరు శాతానికి పైగా పెరిగాయి. ఇరాన్ సైనిక లక్ష్యాలపై అమెరికా దాడులు జరిపినట్లు అమెరికా రక్షణ శాఖ కూడా వెల్లడించింది.

# వివరణ ఎందుకు ఇస్తా?: కొండా సురేఖ
# ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించిన కడియం శ్రీహరి

తనకు చెందిన దేవాదాయ శాఖ అధికారులతో అధికారిక సమీక్ష నిర్వహించారంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. కడియం శ్రీహరిని వివరణ కోరాలని... విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని ఆమె కోరారు. సురేఖ చేసిన ఫిర్యాదుపై కడియం శ్రీహరి తీవ్రంగా స్పందించారు. "నేను ఏ తప్పు చేయలేదు. అలాంటప్పుడు ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం నాకు లేదు" అని ఆయన తేల్చిచెప్పారు. తాను ఎప్పుడూ ప్రోటోకాల్‌కు లోబడే పనిచేస్తానని స్పష్టం చేసిన కడియం... ఇదంతా కేవలం అవగాహన లోపం వల్లనే జరుగుతోందని అన్నారు. దేవాదాయ శాఖపై సమీక్ష నిర్వహించే హక్కు తనకు లేదనే విషయం ఒక ప్రజాప్రతినిధిగా తనకు తెలుసని కడియం శ్రీహరి అన్నారు. "నా నియోజకవర్గంలోని పలు ఆలయాల సమస్యల పరిష్కారం కోసం మాత్రమే సంబంధిత శాఖ కమిషనర్, అధికారులు, ఆలయ చైర్మన్లను కలిశాను. అక్కడ ఎలాంటి అధికారిక సమీక్ష నిర్వహించలేదు. కేవలం క్షేత్రస్థాయి సమస్యలను మాత్రమే వారి దృష్టికి తీసుకెళ్లాను" అని వివరించారు. దేవాదాయ శాఖలో నిధులు లేవని చెప్పడంతో... ఆలయాల అభివృద్ధికి సంబంధించిన ఎస్టిమేషన్‌లను (అంచనాలను) మాత్రమే కోరినట్లు వెల్లడించారు. ఈ వివాదంపై కొండా సురేఖను ఉద్దేశించి కడియం శ్రీహరి పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాల్లో కొందరు కొత్త అలవాట్లు నేర్చుకున్నారు. నిత్యం ఏదో ఒక కాంట్రవర్సీ క్రియేట్ చేస్తూ... వార్తల్లో ఉంటూ ప్రజల మధ్య బతకాలని చూస్తున్నారు" అని



ఎద్దేవా చేశారు. తన నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం తాను ఎవరినైనా కలుస్తానని... అవసరమైతే మంత్రులను, ముఖ్యమంత్రిని కూడా కలిసి నిధులు సాధించుకుంటానని స్పష్టం చేశారు.

# నాకు మంత్రి పదవి ఇవ్వండి..
# నీళ్లు తెచ్చి చూపిస్తా: హరీశ్

హరీశ్ రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టులో కాంగ్రెస్ నేతలు రూ.2,328 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. బ్యారేజీని 152 మీటర్ల ఎత్తులో నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అనుమతినిచ్చిందని, ఆ ఒప్పంద పత్రాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తాను చెబుతున్న విషయాలు అబద్ధమని తేలితే తన పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నదుల్లో నీటి లభ్యత ఉన్నప్పటికీ జలాశయాలను నింపడం లేదని, దేవాదుల పంపులను నడపడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో 90 శాతం చెరువులు ఎండిపోవడం ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. నిపుణుల సలహాలు, కేంద్ర ప్రభుత్వ అనుమతులతోనే తాము కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని, ఇందులో ఎలాంటి రాజకీయ కోణం లేదని హరీశ్ రావు సమర్థించుకున్నారు. తమ ప్రభుత్వంపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని, దీనికి కేసీఆర్, హరీశ్ రావులే బాధ్యులని జ్యుడీషియల్ కమిషన్ నివేదిక ఇవ్వడం, అలాగే సీబీఐ విచారణకు డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో హరీశ్ రావు ఈ విధంగా ఎదురుదాడికి దిగారు.

# 'మీరు ఇవ్వలేదు.. మేమే కొట్లాడి
# తెచ్చుకున్నాం'.. కిషన్‌రెడ్డిపై భట్టి ఫైర్

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కొత్తగా కేటాయించింది ఏంటని ప్రశ్నించారు. బ్లాక్ కేటాయించినప్పటికీ మైనింగ్ లీజుకు అవసరమైన అనుమతులు మాత్రం ఇవ్వలేదని చెప్పారు. కొత్త చట్టం ప్రకారం తాడిచెర్ల-2ను సింగరేణికి ఇవ్వబోమని కేంద్రం చెప్పిందన్నారు. అయితే ఆ చట్టం అమల్లోకి రాకముందే ఈ బ్లాక్ సింగరేణికి కేటాయించిన విషయాన్ని తాము ప్రధాని, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పోరాడటంతో చివరకు అనుమతులు వచ్చాయని చెప్పారు. ఇప్పటికైనా అనుమతులు ఇచ్చినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణపై నిజంగా బీజేపీకి ప్రేమ ఉంటే సింగరేణి పరిధిలో ఉన్న అన్ని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని భట్టి డిమాండ్ చేశారు. అదే తెలంగాణ ప్రయోజనాలను కాపాడే నిర్ణయమవుతుందని అన్నారు.

## ఇరాన్ నన్ను హత్య చేయాలని
## చూస్తోంది: ట్రంప్ సంచలన ఆరోపణలు

కొనసాగిస్తోందన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న నాయకత్వం గతంతో పోలిస్తే కొంత హేతుబద్ధంగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో కొనసాగుతున్న చర్చలు ఇక ప్రయోజనం లేవని ట్రంప్ స్పష్టం చేశారు. "ఈ రాత్రే ఇరాన్‌పై మళ్లీ తీవ్ర దాడులు చేస్తాం. వారు రోజూ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నారు" అని హెచ్చరించారు. కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చర్చలు కొనసాగించాలని చర్చల బృందం భావిస్తే కొనసాగించవచ్చని, కానీ వాటిపై తనకు నమ్మకం లేదన్నారు. మరోవైపు, అమెరికా బుధవారం జరిపిన వైమానిక దాడుల్లో తమ సైన్యానికి చెందిన ఎనిమిది మంది సైనికులు మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. దక్షిణ ఇరాన్‌లోని బందర్ అబ్బాస్, బుషెహర్ ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయని పేర్కొంది. అమెరికా ఏకపక్ష దాడులతో ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించిందని ఇరాన్ విదేశాంగ శాఖ ఆరోపించింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పవన్ వీరాభిమాని
# నిరంజన్ మృతి

హన్మకొండ : జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు వీరాభిమాని అయిన పొనుగంటి నిరంజన్ (17) అనారోగ్యంతో కన్నుమూశాడు. హన్మకొండకు చెందిన నిరంజన్, అరుదైన జన్యుపరమైన వ్యాధితో కొంతకాలంగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచాడు. తీవ్ర అనారోగ్యంతో పోరాడుతున్నప్పటికీ, జీవితంపై కొండంత ఆత్మవిశ్వాసంతో ఉన్న నిరంజన్ మరణవార్త అందరినీ కలచివేసింది. నిరంజన్ మరణం గురించి తెలుసుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు ఇలా అర్థాంతరంగా తనువు చాలించడం తనను ఎంతగానో బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరంజన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరోవైపు ప్రముఖ నటుడు సోనూసూద్ సైతం ఈ విషయం తెలిసి స్పందించారు. నిరంజన్ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి పరామర్శించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో వారికి అన్ని విధాలా అండగా ఉంటానని, భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా ఇచ్చారు.



# అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

**చౌటుప్పల్, జులై 8, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు బుధవారం పట్టుకున్నారు.సీఐ జి. మన్మథ కుమార్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది ఎం.సందీప్, శ్రీహరి వాహన గస్తీ నిర్వహిస్తుండగా, అక్రమంగా పశువులను తరలిస్తున్నారనే సమాచారం అందటంతో కొయ్యలగూడెం వంతెన వద్ద వాహనాల తనిఖీలు చేపట్టగా.. టీజీ 15 టి 4169 నెంబర్ గల డీసీఎం వాహనాన్ని అనుమానాస్పదంగా ఆపి పరిశీలించాగా అందులో మొత్తం 37



పశువులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు . వాటిలో 32 ఆవులు, 5 ఎద్దులు ఉన్నట్లు తెలిపారు . వాహనం నడుపుతున్న వ్యక్తి సికింద్రాబాద్‌లోని లాలాగూడకు చెందిన ఎస్.కె.అలీపాషా (42)గా పోలీసులు గుర్తించారు. ఖమ్మం జిల్లా పనితాపురం పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను షాద్‌నగర్‌లోని సర్దార్‌నగర్‌కు తరలిస్తున్నట్లు వాహన డ్రైవర్ తెలిపాడు. ఈ ఘటన పై స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్, జులై 8,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్వర్గీయ వైఎస్ రాజశేఖరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు. ప్రజలకు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , చౌటుప్పల్ పురపాలక చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, మునుగోడు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బురాజు గౌడ్ , మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్, బ్లాక్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి , సింగిల్ విండో వైస్ ఛైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, కౌన్సిలర్స్ బద్రి గాలయ్య, కోసనం రాజశేఖర్ రెడ్డి, పాక చిరంజీవి, పిల్లలమర్రి మధుసూదన్, బతుల విప్లవ్ దేపరాజు, సర్పంచులు భీమిడి ప్రదీప్ జి, గంజి వనజ కృష్ణ, రెక్కల మహేందర్ రెడ్డి, పులనగరి అశ్విన్ గౌడ్,మర్రి వంశీధర్ రెడ్డి, గంగాపురం నగేష్, కారంటోతు రాజు, జువ్వి నరసింహ, సాతీరి శ్రీధర్ బాబు, కో ఆప్షన్ మెంబర్లు బాబా



షరీఫ్, ఎస్ కే జానీ బాబు, పస్తం గంగారాం, మార్కెట్ డైరెక్టర్లు డిల్లీ చంద్రకళ, పబ్బు శ్రీకాంత్, ఎండీ గౌస్ ఖాన్,బోయ వెంకట్, కాటేపల్లి నవీన్, దేవాలయ చైర్మన్లు బొబ్బిల్లా మురళి, కంచర్ల అశ్విన్ రెడ్డి, దేప శ్యామ్ సుందర్, తూర్పునూరి నరసింహ, షాది ఖాన చైర్మన్ షేక్ కరీం,ఉపసర్పంచులు గడ్డం సత్యం, పూలానగరి శ్రావణ్ కుమార్, పిన్నిటి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు భక్తుల శ్రీహరి, కంది భూపాల్ రెడ్డి, మేకల దేవేందర్ రెడ్డి, బక్క శ్రీనాథ్, బతుల భద్రం, లచ్చు నాయక్, మస్తాన్ బాబు, నీలు నాయక్, బక్క మల్లయ్య, ఆవుల యేసు, మాదని గోపాల్, సామా కూర యాదయ్య, ఇప్ప వెంకటేష్, చాంద్ పాషా, ఎజాస్ పాషా, తగరం నాగరాజ్, డిల్లీ శేఖర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

# తిమ్మాజిపేట బస్టాండ్‌లో సీసీ రోడ్డు పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన

**ప్రయాణికులకు మెరుగైన మౌలిక వసతులే ప్రభుత్వ లక్ష్యం**

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట బస్టాండ్‌లో 11.5 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించిన మంత్రి, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోనూ పట్టణాలకు దీటుగా రహదారులు, రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తిమ్మాజిపేట బస్టాండ్‌కు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నందున సీసీ రోడ్డు నిర్మాణంతో దుమ్ము, బురద సమస్యలు తొలగిపోవడంతో పాటు ప్రయాణికులకు, వాహనదారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. తిమ్మాజిపేట అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని, ప్రజల అవసరాలకు



అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్**



**చౌటుప్పల్, జులై 8,క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే, నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు కల్పించాలని చౌటుప్పల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా చౌటుప్పల్ బంగారిగడ్డ లోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి సమస్యలను విద్యార్థులను , తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను,అడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రమైన వాతావరణం, త్రాగునీరు, మరుగుదొడ్లు, శుభ్రమైన మధ్యాహ్నం భోజనం, అందించినప్పుడే విద్యార్థులు , ప్రభుత్వ పాఠశాలలకు విచ్చేసి విద్యను అభ్యసించగలరని అన్నారు. ప్రాథమిక పాఠశాల నందు ఉపాధ్యాయుల కొరత, వంటశాల గది, విద్యార్థులు ఆడుకునే పరికరాలు, లేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యను బోధించడం జరుగుతుందని, బంగారుగడ్డ లో ఉన్న ప్రాథమిక పాఠశాలను పదవ తరగతి వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా సమాన విద్య అవకాశాలు కల్పించవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి, విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, తూర్పునూరి మల్లేశం, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

**మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతిపత్రం అందజేత**

**చౌటుప్పల్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్**



**చౌటుప్పల్, జులై 8, క్రైమ్ మిర్రర్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని, కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు స్వచ్ఛమైన తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కళాశాలలో తాగునీటి ప్లాంటును వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చి విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మరుగుదొడ్లు, తాగునీరు, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పోలేపల్లి మల్లేష్, జూనియర్ కళాశాల కార్యదర్శి సిద్దు, యశ్వంత్ ,సిద్దు,వంశీ,సాయి ,మంజునాథ్,తదితరులు పాల్గొన్నారు.

# బిజినపల్లిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కలిసి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సంక్షేమం కోసం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతు సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతి, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన అందించిన సేవలు రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పించారు.



# వై.ఎస్. రాజశేఖర రెడ్డి సేవలు మరువలేనివి

**రాజీవ్ స్మారక ట్రస్ట్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి వేడుకలు**

**కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్**


**చౌటుప్పల్,జులై 8, క్రైమ్ మిర్రర్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ రాజీవ్ స్మారక భవనంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం, చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ లు వై.ఎస్.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచంద్రర్, రాజీవ్ స్మారక ట్రస్ట్ అడ్వైజర్ నల్ల నరసింహ, ఓబీసీ మున్సిపల్ అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్, ఐఎన్టియుసి బ్లాక్ అధ్యక్షులు కచ్చర్ల జగ్గయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాని గోపాల్, మాజీ షాదీఖానా చైర్మన్ ఎండి ఆజాజ్,ఐ ఐ ఎన్ టి యు సి మండల ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఐఎన్టియుసి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు సుర్కంటి భగవత్ రెడ్డి,నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






# రంగారెడ్డి జిల్లా బీజేపీ ఎండోమెంట్ సెల్ (ధార్మిక) జాయింట్ కన్వీనర్‌గా ఆర్. సతీష్ కుమార్ (నరేష్) నియామకం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** తెలంగాణ బీజేపీ ఎండోమెంట్ సెల్ (ధార్మిక) రంగారెడ్డి జిల్లా జాయింట్ కన్వీనర్‌గా ఆర్. సతీష్ కుమార్ (నరేష్) నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన నియామక పత్రాల ప్రదాన కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ ఎండోమెంట్ సెల్ (ధార్మిక) రాష్ట్ర కన్వీనర్ శ్రీ అన్నా వజ్జుల సూర్య ప్రకాశ్ మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో బీజేపీ ఎండోమెంట్ సెల్ (ధార్మిక) ఏర్పాటు చేయడం విశేషమని తెలిపారు. ఇప్పటికే 26 వేలకుపైగా సభ్యత్వాలు నమోదు కావడం గర్వకారణమన్నారు. ఆలయాల అభివృద్ధి, దేవాలయాల భూముల పరిరక్షణ, హిందూ ధర్మ పరిరక్షణ లక్ష్యంగా ఈ విభాగం పనిచేస్తుందని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన ఆర్. సతీష్ కుమార్ (నరేష్) మరకత శివలింగ నామకరణ కార్యక్రమం, రాధా--కృష్ణ ఆలయ స్థాపనతో పాటు అనేక దేవాలయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. దైవ సేవ, దేశభక్తి పట్ల ఆయన అంకితభావం అందరికీ ఆదర్శమని అన్నారు. నియామకం అనంతరం ఆర్. సతీష్ కుమార్ (నరేష్) మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కన్వీనర్ శ్రీ అన్నా వజ్జుల సూర్య ప్రకాశ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాల భూముల రక్షణ, దేవాలయాల అభివృద్ధి, ధార్మిక విలువల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ నర్సింగ్ రావు, సాధు పుంగవులు శంకర్ స్వామి, యోగేష్ ప్రభూజీ, కృష్ణ స్వామి చాముండేశ్వర్, పార్టీ నాయకులు, న్యాయవాదులు, సలహాదారులు తదితరులు పాల్గొన్నారు


భారతీయ జనతా పార్టీ తెలంగాణ
BHARATIYA JANATA PARTY TELANGANA
ఎండోమెంట్ సెల్ (ధార్మిక)
TELANGANA ENDOWMENT CELL (DHARMIKA)





## ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు

**వైయస్ సేవలు మరువలేనివి**

**వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు పాండురాజు కమలాకర్**

**యాదగిరిగుట్ట, జూలై 08(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగం గ్రామంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు,రాళ్ల జనగం వార్డు సభ్యులు పాండురాజు కమలాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యాదగిరిగుట్ట మండల యువజన విభాగం అధ్యక్షులు వట్టిపల్లి భాను ప్రసాద్ గౌడ్, ఎస్టి సేల్ దిరావత్ ఉపేందర్ నాయక్, దిరావత్ ప్రవీణ్ నాయక్, వైయస్సార్ అభిమానులు పాండురాజు సంపత్, దేశవైనా ఐలయ్య,భాను, చింటు,బన్ని,చరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు...



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ డివిజన్ (శేరిలింగంపల్లి నియోజకవర్గం)లో, సురేష్ నాయక్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి జయంతి వేడుకలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా ఆరోగ్య శిబిరం, అన్నదానం మరియు కేక్ కటింగ్ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ , ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపెటి జైపాల్ అన్న , యాదవ కార్పొరేషన్ చైర్మన్ ఎం. రఘునాథ్ యాదవ్ గారు, టి ఆర్ సి ఓ ఆర్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మరియు శేరిలింగంపల్లి కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలను స్మరించుకుంటూనే, నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రస్తుత పథకాలను ప్రశంసించారు. అలాగే, కాంగ్రెస్ పార్టీలో సురేష్ నాయక్ పనితీరును అనుసరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమాజ శ్రేయస్సు కోసం ఆరోగ్య శిబిరం, అన్నదానం మరియు ఉచిత మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టి, తన సోదరుడి సేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తున్న నాగేశ్ ను అభినందించారు.


## ప్రభుత్వ పెన్షనర్స్ సేవాసధనంలో బీదలకు బియ్యం,నిత్యావసర సరుకులు అందజేత ....

**దేవరకొండ టౌన్ జులై 08 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ సేవాసధనంలో అజ్ఞాతవాసి దేవరకొండ నివాసి, పద్మశాలి నేత 10 మంది బీదకుటుంబాలకు బియ్యం, నిత్యావసరం సరుకులు కార్యవర్గ సభ్యులు మునిని వీరయ్య ద్వారా అందజేసినారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగునూరు లింగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ అజ్ఞాత పద్మశాలి నేత బీదలకు బియ్యం,నిత్యావసరం అందజేసి తన పేరు చెప్పకపోవడం వారి గొప్ప మనసుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షులు గంగిడి నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇజాక్, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి మరియు కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు, సభ్యులు, స్వీకరించిన వారి కుటుంబ సభ్యులు పాలుగొన్నారు.



# సీనియర్ కాంగ్రెస్ నేత, ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి తేజావత్ రాంబాబు కన్నుమూత

**రామకృష్ణపూర్, జూలై 8 (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి తేజావత్ రాంబాబు(75)మంగళవారంరాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు.గత మూడు నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. రాంబాబు మరణం కాంగ్రెస్ పార్టీకి,కార్మిక లోకానికి తీరని లోటును మిగిల్చింది.తేజావత్ రాంబాబు గత 45 ఏళ్లుగా కార్మిక ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తూ కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం పోరాడారు. రామకృష్ణపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడిగా, లంబాడీ గిరిజన హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడిగా ఆయన విశేష సేవలందించారు. ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు వెంకట్రావుకు అత్యంత సన్నిహిత సహచరుడిగా ఉంటూ ఎన్నో కార్మిక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు.అగ్రశ్రేణి నాయకత్వంతో కలిసి పనిచేస్తూ కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపును, గౌరవాన్ని సంపాదించుకున్నారు. రాంబాబు భౌతికకాయాన్ని. ఏఐటీయూసీ రాష్ట్రఅధ్యక్షులు సీతారామయ్య,మాజీ ఎమ్మెల్యే సంజీవరావు, కాంపెల్లి సమ్మయ్య, ఐఎఫ్టీయూ అధ్యక్షుడు శ్రీనివాస్,లాల్ కుమార్, లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పల్లె రాజు,నీలం శ్రీనివాస్ గౌడ్,పలువురు రాజకీయ,కార్మిక సంఘాల నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు రాంబాబుతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.






# అన్నదాతకు అండగా అధికారులు..!!

**ఎరువుల షాపుల్లో అధికారుల తనిఖీలతో కదలిక**

**ఎరువుల నిల్వలు, ధరలపై ప్రత్యేక పర్యవేక్షణ**

**ఎరువుల విక్రయాల్లో పారదర్శకతకు పెద్దపీట**


**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎరువుల కొరత, అధిక ధరల సమస్యలు తలెత్తకుండా వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను అధికారులు సందర్శించి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎరువుల నిల్వలు, ధరల వివరాలు, విక్రయ రికార్డులు, రైతులకు అందిస్తున్న బిల్లులను పరిశీలిస్తున్నారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు చేయడం, నిబంధనలకు విరుద్ధంగా ఎరువులను నిల్వ చేయడం, బిల్లులు ఇవ్వకుండా విక్రయించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో ఎరువుల ధరలపై రైతుల నుంచి ఫిర్యాదులు రావడంతో అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలను ముమ్మరం చేశారు. ఫర్టిలైజర్ దుకాణాల వద్ద ధరల పట్టికలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, రైతులకు కొనుగోలు చేసిన ఎరువులకు రశీదులు అందించాలని సూచిస్తున్నారు. వ్యవసాయం మీద ఆధారపడిన రైతులకు సాగు సమయంలో ఎరువులు కీలకమని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు కొనసాగిస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.



**రైతుల ప్రయోజనాలే ప్రథమ లక్ష్యం**

ఎరువుల విక్రయాల్లో పారదర్శకత తీసుకురావడంతో పాటు, నిబంధనలు పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. రైతులు కూడా ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచిస్తున్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న ఈ తనిఖీలతో రైతుల్లో భరోసా పెరుగుతోంది. అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని రైతులు కోరుతున్నారు.

## మరపురాని మహా మనిషి వైయస్సార్



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మరపురాని మహానేత సంక్షేమ సారధి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. బుధవారం వైయస్సార్ జయంతి సందర్భంగా మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ తెచ్చి పేద విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్లేలా భావి భారత పౌరులుగా తీర్చి దిద్దిన మనసున్న నేత వైయస్సార్ అని భౌతికంగా వైయస్సార్ మన మధ్య లేక పోయినా ఆయన సంక్షేమ పథకాలు చిరకాలం గుర్తుండిపోతాయని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం వైయస్సార్ ని స్ఫూర్తిగా తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క నాయకత్వంలో అనేక జనరంజిక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు మిఠాయిలు తినిపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు వికాస్ అగ్రి ఫౌండేషన్ వైస్ చైర్మన్ పచ్చిపులుసు నరేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు.. పీహెచ్‌సీ రిపేర్లకు రూ.14.30 లక్షలు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు నూతన్ కల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నూతనంగా నిర్మిస్తున్న సబ్ సెంటర్ భవనాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణపై సిబ్బందిని ఆరా తీశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్‌తో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్ని ఏఎన్సీ కేసులు నమోదయ్యాయి? పీహెచ్‌సీలో ఎన్ని డెలివరీలు చేశారు? అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఫీవర్ సర్వే జరుగుతుందా? ఎన్ని జ్వర కేసులు నమోదయ్యాయి? అని ఆరా తీశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జనరల్ వార్డు, లేబర్ రూమ్, ఫార్మసీ, మెడికల్ ఆఫీసర్ రూమ్, మీటింగ్ హాల్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి శుభ్రతపై పలు సూచనలు చేశారు. మెడిసిన్ స్టాక్ రికార్డ్, ఏఎన్సీ రిజిస్టర్, బర్త్ ప్లాన్ రిజిస్టర్లను స్వయంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ అప్‌డేట్‌గా ఉండాలని ఆదేశించారు.

**మరమ్మతుల కోసం నిధుల మంజూరు**

పీహెచ్‌సీ భవనం పరిస్థితిని గమనించిన కలెక్టర్ రిపేర్ల కోసం తక్షణమే రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటికి అదనంగా పీహెచ్‌సీ వద్ద ఉన్న రూ.4.30 లక్షల నిధులను కూడా భవన మరమ్మతులకే వినియోగించు కోవాలని సూచించారు. వెంటనే జేఏఎస్ మీటింగ్ నిర్వహించి, పనులు ప్రారంభించాలని మెడికల్ ఆఫీసర్, పంచాయతీ రాజ్ ఏఈని ఆదేశించారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవరావు, సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,మెడికల్ ఆఫీసర్ ఆశ్రిత, సిహెచ్ఓ చరణ్, నూతనకల్, తాసిల్దార్ శ్రీనివాసరావు మెడికల్, పంచాయతీ రాజ్ ఏఈ కళ్యాణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరావు
- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలి
- కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 రవాణా చట్టం రద్దు చేయాలి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జీవనభృతి 12000 చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని డిమాండ్ . ఖమ్మం జిల్లా త్రీ టౌన్ ప్రాంతంలో టింబర్ డిపో ఆటో ట్రాలీ రిక్షా వర్కర్స్ డ్రైవర్స్ 100 మంది సిఐటియు యూనియన్ లో చేరికలు . ఈ సందర్భంగా సీఐటీయూ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ వెంకటేశ్వరరావు సిఐటియు జెండా ఆవిష్కరిస్తూ వారు మాట్లాడారు . రవాణా రంగంలో ఆటో కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు . కిస్తీలు కట్టలేక ఫైనాన్స్ కట్టలేక ఆటోలను అమ్ముకొని రోడ్డున పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . ఎంతోమంది కార్మికులు ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం మాత్రంస్పందించకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు . ముఖ్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రతి ఆటో కార్మికునికి సంవత్సరానికి 12,000 జీవన భృతి వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈరోజు ఆటో కార్మికులు కిరాయిలు లేక అడ్డా ల మీద కూర్చుని ఏ కిరాయి దొరుకుతుందా ఎవరు వస్తారు అని ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు . అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో కూడా రాపిడో లాంటి ప్రైవేట్ సంస్థలు వస్తున్న పరిస్థితి కనిపిస్తుందని అన్నారు . ఇప్పటికే కిరాయిలు లేక ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులకు రాపిడో లాంటి సంస్థలు గుది బండగ మారాయి . రవాణా కార్మికులకు రాపిడో , ఓలా , ఉబర్ , పోర్టల్ లాంటి ప్రైవేట్ యాప్ రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టి యు యాప్ ప్రవేశపెడతానని కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పిస్తానని హామీ ఇచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు రవాణా రంగ కార్మికుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రిగాని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కానీ స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో కార్మికులకు జీవన భృతి చెల్లించినప్పుడు మరి తెలంగాణ రాష్ట్రంలో జీవన భృతి ఎందుకు చెల్లించరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . ఆటో కార్మికుల ప్రయాణం మొత్తం రోడ్డుమీదనే ఉండటంవల్ల వారి యొక్క జీవనం ప్రశ్నార్థకంగా మారిందని వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఒక సమగ్ర చట్టం చేయాలని కోరారు . రవాణా రంగ కార్మికులకు గుది బండగ మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు . ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ జీవన భృతి 12000 వెంటనే చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణు , ఉపాధ్యక్షులు భూక్య శ్రీను , త్రీటౌన్ సిఐటియు కన్వీనర్ మల్లికార్జున్ , తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై విక్రం , జిల్లా ఉపేందర్ , టింబర్ డిపో ఆటో ట్రాలీ రిక్షా డ్రైవర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ కే సైదులు , అధ్యక్షులు బిక్షం , కార్యదర్శి రాజు , సీనియర్ నాయకులు సోమయ్య మరియు డ్రైవర్లు పాల్గొన్నారు .

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా మరింత సేవలు అందేలా పనిచేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి జిల్లా, జులై 8,క్రైమ్ మిర్రర్ :** అంగన్వాడి కేంద్రాల ద్వారా మరింత సేవలు అందేలా పని చేయాలని స్థానిక సంస్థలు కలెక్టర్ భాస్కరరావు అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ...క్షేత్రస్థాయిలో అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు వారీగా సీడీపీఓలు, సూపర్వైజర్లు సమయపాలన పాటిస్తూ అంగన్వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాల్సిన అన్ని సేవలు అర్హులైన లబ్ధిదారులకు వంద శాతం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రీ-స్కూల్ పిల్లలు సర్వే ప్రకారం ప్రతిరోజూ కేంద్రాలకు హాజరయ్యేలా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని, అంగన్వాడీ కార్యకలాపాల్లో పారదర్శకతను పాటించాలని తెలిపారు. పోషణ ట్రాకర్, ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లలో లబ్ధిదారుల వివరాలు ఒకే విధంగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని, ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులను ఎంపీడీఓలు, తహసీల్దార్లతో సమన్వయం చేసుకుని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సీడీపీఓలు, సూపర్వైజర్లు తమ నెలవారీ టూర్ డైరీలను ప్రతి నెల జిల్లా కార్యాలయానికి తప్పనిసరిగా పంపించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్, సీడీపీఓలు వెంకటరమణ, శైలజ, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.




# క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**


# బాల కార్మికత్వ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి

**యాదాద్రి జిల్లా అదునపు కలెక్టర్ భాస్కరరావు**

**యాదాద్రి జిల్లా, జూలై 8, క్రైమ్ మిర్రర్ :** ఆపరేషన్ ముస్కాన్‌ను సమర్థవంతంగా అమలు చేసి బాల కార్మికత్వ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..గతంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో ఎంతమంది బాలలను గుర్తించి రక్షించి, వారి స్వస్థలాలకు సురక్షితంగా పంపించారనే వివరాలను సమీక్షించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన బృందాలు సమన్వయంతో పనిచేయాలని, చేపట్టిన చర్యలు ప్రతిరోజూ ప్రజలకు తెలియజేసే విధంగా పత్రికల్లో ప్రచారం కల్పించాలని సూచించారు. జిల్లాలోని అన్ని వాణిజ్య సంస్థలు, హోటళ్లు, దుకాణాల యజమానులు తమ సంస్థల ముందు “మా వద్ద 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో నియమించము” అనే సందేశంతో నేమ్ బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునేలా సంబంధిత శాఖలు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాల్లో రక్షించబడిన బాలల సంరక్షణ, పునరావాసం కోసం ప్రత్యేక షెల్టర్ హోమ్ ఏర్పాటు దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. బాల కార్మికత్వం, బాలల అక్రమ రవాణా, బాలలపై దోపిడీ వంటి ఘటనలను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ జయశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు, పోలీసు శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధులు, జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ సిబ్బంది, చైల్డ్‌లైన్ సిబ్బంది, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



# అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.మండలంలోని బిక్కుమల్ల చెక్‌పోస్ట్ వద్ద బుధవారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఏపీ39ఎజు6393 డీసీఎం వాహనంలో రాజమహేంద్రవరం జిల్లా జగ్గంపేట సంత నుండి హైదరాబాద్ నర్సింగికి అక్రమంగా తరలిస్తున్న 32 పశువులు గుర్తించారు.పశువులను వెంటనే స్వాధీనం చేసుకొని రాజాపేట గోశాలకు తరలించి సంరక్షణకు అప్పగించారు.ఈ ఘటనకు సంబంధించి వాహన డ్రైవర్ జి. వెంకటేశ్వరరావు, సహాయకుడు వీరబాబు,వాహన యజమాని శ్రీకాంత్ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**స్థానిక సంస్థలు కలెక్టర్ భాస్కరరావు**



**యాదాద్రి జిల్లా, జూలై 8, క్రైమ్ మిర్రర్ :** పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు, రహదారి, పాఠశాల భవన నిర్మాణం వంటి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, గ్రామ రహదారి పనులు, పాఠశాల భవన నిర్మాణ పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామంలోని రోడ్ల నిర్మాణం పనులను వేగవంతం చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పాఠశాల భవనం,పాఠశాలలో కమ్యూనిటీ సానిటరీ,నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీతా రెడ్డి,హౌసింగ్,పంచాయతీ రాజ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంస్థాన్ లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

**వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శాలు నేటికీతరానికి స్ఫూర్తిదాయకం**

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 08(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి రహీమ్ షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం పండ్లు పంపిణీ చేసి వృద్ధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతు సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతి విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన అందించిన సేవలు రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిపోయారని పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శాలు నేటికీతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వెంకం బాయి తండా సర్పంచ్ వసంత బాలు నాయక్, నారాయణపురం గ్రామ వార్డు సభ్యులు సురపల్లి వెంకటేష్, సభావాత్ రఘు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు నర్సింహ, రేవనపల్లి గోపాల్ ,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్, పల్లె జంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**వనపర్తి జూలై 8 క్రైమ్ మిర్రర్:** దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని పెబ్బేరు మండల అధ్యక్షుడు యాపర్ల రామిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు. కొంతం దయాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి అన్నారు.వైఎస్సార్ 77వ జయంతిని పురస్కరించుకొని పెబ్బేరు మండల మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు కలిసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,కౌన్సిలర్లు శివసాయి, తాటికొండ కృష్ణ,నాయకులు యుగంధర్ రెడ్డి,వెంకటేష్ సాగర్,గంధం రంజిత్ కుమార్,సురేందర్ గౌడ్,మాలపల్లి సర్పంచ్ అశోక్,కొత్త సూగూర్ సర్పంచ్ దండు పద్మ అర్జున్,ఆవుల కురుమూర్తి, వెంకట రమణ,నరేందర్,చిట్టి బాబు,గోవిందు నాయుడు,జగదీశ్వర్ రెడ్డి,బూరమోని రాములు,రణధీర్ రెడ్డి,మోతే రాములు,వడ్డే ఆంజనేయులు,కుప్పల సత్యం,బొట్టు శీను,మాజీ డైరెక్టర్ రాముడు,పరుశురాం,చింతకాయల మహేష్,అయ్యవారిపల్లి లక్ష్మణ్,గంధం ఉత్తమ్ మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# టిఎల్ఎఫ్ 19వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి హాజరైన ఖమ్మం జిల్లా ప్రతినిధులు




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం 19వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ మరియు తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మన్ మరియు ఫౌండర్ కత్తి వెంకటస్వామి రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ ప్రధాన కార్యదర్శి వేణు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ప్రతినిధులు రాష్ట్ర కార్యదర్శి కోడిరెక్క ఉమాశంకర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు జంగిపల్లి రవి పాల్గొని అధ్యాపకుల సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించడంతో పాటు ప్రైవేటు అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల చర్చించడం జరిగింది. ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని అధ్యాపకుల సంక్షేమం కోసం మూడు తీర్మానాలను రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ ప్రకటించారు. ప్రతి ప్రైవేట్ ఆధ్యాపకునికి 12 నెలల గౌరవ వేతనం, హెల్త్ కార్డులు, పీఎఫ్ అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ ప్రైవేటు అధ్యాపకుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలియజేశారు. వారికి యాజమాన్యం నుండి అందవలసిన పిఎఫ్ మరియు హెల్త్ స్కీములు అలాగే 12 నెలల గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా టిఎల్ఎఫ్ చైర్మన్ కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అధ్యాపకుల పాత్ర గొప్పదని మేధావి వర్గాలు గొంతు విప్పడం ద్వారానే తెలంగాణ సమాజంలో చర్చ జరిగిందని నాడు టిఎల్ఎఫ్ ముందు ఉన్న ఒకే ఒక్క లక్ష్యం తెలంగాణ సాధించడం ప్రస్తుతం ప్రైవేటు అధ్యాపకుల సంక్షేమం కోసం మరో ఉద్యమం చేయవలసి వస్తే టీ ఎల్ ఎఫ్ ఎప్పుడు ముందు ఉంటుందని తెలియజేశారు. త్వరలో ఖమ్మం జిల్లా అధ్యాపకులతో టి ఎల్ ఎఫ్ జిల్లా మహాసభను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కోడిరెక్క ఉమాశంకర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గోపినాథ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు జంగిపల్లి రవి, నాయకులు మార్కంపూడి రామదాసు పాల్గొని ప్రసంగించారు.

# సార్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలి

**బీజేపీ మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్**



**సంస్థాన్ నారాయణపురం, జూలై 08(క్రైమ్ మిర్రర్):** భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్ ) కార్యక్రమంలో భాగంగా అల్లందేవిచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని నాగవారిగూడెంలో పి ఎల్ ఓ గుత్త రాణమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సైఆర్ నమోదు ప్రక్రియను భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఓటరు తమకు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓలకు వెంటనే అందజేయాలని కోరారు. గడువులోపు ఫారాలను సమర్పించకపోతే ఓటరు జాబితాలో పేరు కోల్పోయే అవకాశం ఉండవచ్చని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్పందించి తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హులైన ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎస్సైఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అంతటి సురేష్ గౌడ్,మండల నాయకులు ముక్కెర్ల లింగస్వామి యాదవ్, బూత్ అధ్యక్షులు వంటల గణేష్ యాదవ్,మండల నాయకులు ఎలిమినేటి రాజేందర్ రెడ్డి,వంటల లింగస్వామి,జక్కా నర్సిరెడ్డి అన్యాలపు రంగయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.బి

# మెండే నరసింహా కు పూలమాల వేసి నివాళులర్పించిన

**చిట్యాల మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ చెందిన మెండే నరసింహా అనారోగ్యంతో మృతి చెందగా వారి ప్రార్థవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించిన చిట్యాల మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కుక్కల మోహన్, కోసనం అశోక్, మెట్టు మనోహర్, శ్రీకాంత్ చారి తదితరులు ఉన్నారు

# ఎస్ ఐ ఆర్ విషయంలో పట్టణ ప్రజలందరూ సహకరించాలి

**మున్సిపల్ కమీషనర్ మహముద్ షేక్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలతో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ను విజయవంతం చేయడానికి పట్టణం ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలో పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారంలను తగిన వివరాలతో నింపి వెంటనే బూత్ లెవెల్ అధికారులకు అందజేయాలని సూచించారు. ఇట్టి విషయంలో పట్టణంలో బూతు లెవెల్ అధికారులు తీసుకున్న ఎన్యూమరేషన్ ఫామ్ ల ఆన్లైన్ లో పొందుపరుస్తున్న కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.



# ఘనంగా రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి

**రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన**

**గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో దిగింత మహానేత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి సీనియర్ నాయకులు గుత్తా లవకుమార్ రెడ్డి దుబ్బాలి లింగయ్య ఏర్పుల వెంకన్న తిరుమల్ రెడ్డి నలవెల్లి లింగయ్య గంటల పుల్లారెడ్డి పవనగంటి ఆంజనేయులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నూతి తీర్మలేశ్ అవనగంటి మహేష్ గుండపురి తీర్మలేశ్ మత్స్య గిరి యాదయ్య హరీష్ చారి తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమం




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, గ్రామాభివృద్ధి కార్యాచరణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని చిట్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం అన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయ ఆదిత్య భవన్‌లో గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జి పి డిపి) అంశంపై నిర్వహించిన ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో చిట్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం, మండలంలోని సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన, ప్రభుత్వ మార్గదర్శకాల అమలు, నిధుల వినియోగం, గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారుల పాత్ర తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కల పంపిణీ



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి కుటుంబం బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జుంజి రాజు, వార్డు సభ్యులు సాపిడి అనిత అశోక్, గ్రామ పెద్దలు లడే రాములు, బేబిరి సోమయ్య, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్ , కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆతక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 9-7-2026


# నాగర్‌కర్నూల్ లో రూ.12 కోట్లతో అత్యాధునిక బస్టాండ్‌కు శంకుస్థాపన




**రాష్ట్రంలోనే ఆదర్శ బస్టాండ్‌గా తీర్చిదిద్దుతాం**

**ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల బాట పట్టించిన ఘనత ప్రజా ప్రభుత్వానిదే**

**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** జిల్లా కేంద్రం నాగర్ కర్నూల్ అభివృద్ధిలో మరో కీలక మైలురాయి ఆవిష్కృతమైంది, పట్టణంలోని బస్ డిపో సమీపంలో నాలుగు (4)ఎకరాల ప్రభుత్వ స్థలంలో రూ.12 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వాణిజ్య సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేసేలా రూపుదిద్దుకోనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు, రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, శంకుస్థాపన చేశారు. ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దేశంలోనే అత్యుత్తమ ప్రజా రవాణా సంస్థగా ఎదుగుతోందని, ఒకప్పుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న ఆర్టీసీ నేడు ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ లాభాల బాటలో పరుగులు పెడుతోందని మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 10,170 బస్సులు, 97 డిపోలు, 364 బస్టాండ్లు, సుమారు 55 వేల మంది ఉద్యోగులతో తెలంగాణ ఆర్టీసీ ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చుతోందని, ప్రజా రవాణాలో తెలంగాణ ఆర్టీసీ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని, మహిళా లక్ష్మీ పథకం ద్వారా ఇప్పటి వరకు 326 కోట్లకు పైగా మహిళా ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని, ఈ పథకం ద్వారా మహిళలు రూ.11,377 కోట్ల మేర ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకున్నారని వివరించారు. మహిళలను బస్సుల యజమానులుగా భావిస్తూ వారికి ఆర్థిక భరోసా కల్పించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని, ఈ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికే దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, పదేళ్లపాటు కొత్త బస్సుల కొనుగోలు జరగలేదని, 53 రోజులపాటు సాగిన ఆర్టీసీ సమ్మె సమయంలో కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా సంస్థను మరింత సంక్షోభంలోకి నెట్టారని, అయితే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు వచ్చిన తర్వాత మూడు రోజుల్లోనే ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లను పరిష్కరించడంతో పాటు వివిధ కారణాలతో ఉద్యోగాలకు దూరమైన 355 మంది ఉద్యోగులకు తిరిగి నియామక పత్రాలు అందించిందని గుర్తు చేశారు. ఆర్టీసీ అభివృద్ధిలో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడిన మంత్రి, ప్రజలు కూడా ఆర్టీసీని తమ సొంత సంస్థగా భావించి ఆదరించాలని, ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం కొనసాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ బీఎల్‌వోలు అందించే ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి, అవసరమైన ఫొటోలు సమర్పించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తన ఓటును జాబితాలో కొనసాగించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈసారి వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో రైతులు నీటి వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో అధిక లాభాలు ఇచ్చే పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే రైతులకు మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. నాగర్‌కర్నూల్‌లో నిర్మించనున్న నూతన బస్టాండ్ రాష్ట్రస్థాయిలోనే ఆదర్శ బస్టాండ్‌గా నిలిచేలా అత్యాధునిక ప్రమాణాలతో నిర్మిస్తామని, ప్రయాణికులకు అన్ని రకాల వసతులు కల్పించడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపడతామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి రాజీ పడటం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి అర్హ కుటుంబానికి పక్కా ఇల్లు అందిస్తామని తెలిపారు.

# నాగర్‌కర్నూల్‌లో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభించిన మంత్రులు

**నాగర్‌కర్నూల్‌లో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభించిన మంత్రులు**

**గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలో బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యుత్ సరఫరాను మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించాలనే లక్ష్యంతో ఈ సబ్‌స్టేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి, ఈ సందర్భంగా



మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్లు, ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తూ విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సబ్‌స్టేషన్ ప్రారంభంతో పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వోల్టేజ్‌తో కూడిన నిరంతరాయ విద్యుత్ సరఫరా అందడంతో పాటు విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్‌ఈ), నాగర్‌కర్నూల్ ఆర్డీవో ఇ. అర్చన, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రి రోగులను మభ్యపెట్టి ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తే కఠిన చర్యలు

**భద్రాద్రి కొత్తగూడెం జులై 08 :** భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో రవాణా శాఖ, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రైవేట్ అంబులెన్స్ యజమానులు, డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను మభ్యపెట్టి ఇతర ప్రాంతాల్లోని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై ప్రభుత్వ ఆసుపత్రి నుంచి రోగులను తప్పుదోవ పట్టించి ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించడం, రోగులు లేదా వారి కుటుంబ సభ్యుల అజ్ఞానాన్ని ఆసరాగా చేసుకుని అధిక అంబులెన్స్ ఛార్జీలు వసూలు చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశానికి ముందు అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు ఫారూక్, రాజశేఖర్ రెడ్డి ప్రైవేట్ అంబులెన్స్‌లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రం, డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు తదితర పత్రాలను పరిశీలించారు. అనంతరం ఏఎంవీఐలు ఫారూక్, రాజశేఖర్ రెడ్డి మరియు ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ, ఇప్పటికే అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న రోగులు, వారి కుటుంబ సభ్యుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని, అంబులెన్స్ సేవలను నైతిక విలువలు, చట్ట నిబంధనలకు అనుగుణంగా అందించాలని సూచించారు.

# గంజాయి కేసులో ఇద్దరు అరెస్టు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** గంజాయి సరఫరాకు సంబంధించిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసి, 800 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్న మీర్పేట్ పోలీసులు. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శోభన్ తెలిపిన వివరాల ప్రకారం నందనవనం మెట్రో బార్ మరియు రెస్టారెంట్ వద్ద గంజాయితో అనుమానాస్పదంగా సంచరిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో మీర్పేట్ పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకొని ఆ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా ఏ వన్ గా ఖమ్మం జిల్లాకు చెందిన ఓర్సు స్టాలిన్ మేడ్చల్ జిల్లా దుండిగల్ నివాసం, ఏ టు శ్రీరామ్ షణ్ముఖ్ వయసు 23, మణుగూరు కు చెందిన ఇతను హైదరాబాదులోని కోటిపేటలో వాటర్‌ప్రూఫింగ్ వ్యాపారం చేసేవారని విచారణలో తేలడం జరిగింది. పంచనామ నిర్వహించి ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

# గోదావరి జలాలను విడుదల చేయాలి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** కన్నెపల్లి వద్ద మోటార్లను ఆన్ చేసి ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాల విడుదల చేయాలని బుధవారం బీఆర్ఎస్ ధర్నా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నూతనకల్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ నూతనకల్ మండలంలో వర్షాలు లేక సాగు ముందుకు సాగకపోవటంతో రైతులు అయోమయంలో ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి మండలంలోని చెరువులు కుంటలను నింపి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ మాజీ పీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న గౌడ్ మాజీ సర్పంచ్ల ఫోరం చైర్మన్ సూడి లింగారెడ్డి, సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ ,గాడిదల లింగరాజు మాదాసు వెంకన్నకాస నరేందర్ యాదవ్ ,చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి, జటంగి సరిత కృష్ణ, కోటేష్ నాయక్ బికుమల్ల మాజీ సర్పంచ్ కప్పల రామ్మూర్తి గౌడ్ మండల నాయకులు రేసు వెంకటేశ్వర్లు బత్తుల విజయకుమార్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మండల యువజన నాయకులు విద్యార్థి విభాగ నాయకులు కర్షకులు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా అర్బన్ భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధిగా ఏ. గోపాల్ రావు నియామకం



**కూకట్ పల్లి, జూలై 08 (క్రైమ్ మిర్రర్) :** రంగారెడ్డి జిల్లా అర్బన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన ఏ. గోపాల్ రావును రంగారెడ్డి జిల్లా అర్బన్ భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సందర్భంగా వనపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీలో పార్టీ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, బాధ్యతలు లభిస్తాయని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే అందరినీ కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేసి, రానున్న గ్రేటర్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఏ. గోపాల్ రావుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు.



# బడుగు మోహన్ ప్యానెల్ అభ్యర్థుల విజయానికి విస్తృత ప్రచారం

**చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్యానెల్ కట్టుబడి ఉంటుంది**

**చౌటుప్పల్ పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్**

**చౌటుప్పల్,జూలై 8, క్రైమ్ మిర్రర్ :** చేనేత సహకార సంఘం ఎన్నికల నేపథ్యంలో అధ్యక్ష అభ్యర్థి బడుగు మోహన్ ప్యానెల్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ చౌటుప్పల్ పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ కాలనీలు, వీధులు, చేనేత కార్మికులను నేరుగా కలిసి బడుగు మోహన్ ప్యానెల్ సభ్యులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చేనేత సహకార సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, పారదర్శక పాలన లక్ష్యంగా బడుగు మోహన్ ప్యానెల్ పనిచేస్తుందని పేర్కొన్నారు. చేనేత సహకార సంఘం ఎన్నికల సందర్భంగా చైర్మన్ అభ్యర్థిగా బడుగు మోహన్, డైరెక్టర్లుగా కాటబత్తిని భీమయ్య, గోశిక నరసింహ, గోశిక లక్ష్మీపతి, గోశిక శ్రీకాంత్, దోర్నాల లక్ష్మీనారాయణ, పాపని రామకృష్ణ తమ ప్యానెల్ తరఫున విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులను కలిసి తమ ప్యానెల్ గుర్తులపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయాలంటే సేవా భావం కలిగిన నాయకత్వం అవసరమని, అందుకే బడుగు మోహన్ ప్యానెల్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సభ్యులను కోరారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, సంఘం అభివృద్ధికి ఈ ప్యానెల్ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్యానెల్ అభ్యర్థులు, చేనేత సహకార సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఎస్ ఐ ఆర్ ఎన్యూమరేషన్ ఫారం నింపే విషయంలో ఓటర్లు జాగ్రత్తలు పాటించాలని ఆర్డీవో జనార్దన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ సూచించారు. కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని 19 వార్డులో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బి ఎల్ వో లు పంపిణీ చేసిన వారంలో తప్పులు లేకుండా జాగ్రత్తగా తమ వివరాలు రాసి నిర్ణీత తేదీలోపు బిఎల్ఓ లకు అప్పగించాలని వారు పేర్కొన్నారు. ఫారం నింపే విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే బిఎల్ఓ ల సూచనలు పాటించాలని చెప్పారు. ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ ఫారం ఆన్లైన్ కార్యక్రమం కూడా ప్రారంభమైందని తెలిపారు. కార్యక్రమంలో అలివేలు శ్రీనివాస చారి రెహానా శారద సువర్ణ ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ప్రొసిడెంట్ అందజేత

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి జులై 8 క్రైమ్ మిర్రర్ :** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని పూరు గుడిసె లో నివసించే 45 మందిని గుర్తించారు. బుధవారం నాలుగో వార్డ్ కు చెందిన 7 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి పత్రాలను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటికి ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు జములమ్మ, భాగ్యలక్ష్మి శివ, మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి, వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, దాసరి రాముడు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**రూ.5000 విలువగల పుస్తకాలు అందించిన ప్రొఫెసర్స్ రావుల కృష్ణ, విజయలత**

**విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి**

**సెంట్రల్ యూనివర్సిటీ ప్రొపెసర్ డా.రావుల కృష్ణ**



**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** పాలకవీడు మండలం మూసిఒడ్డు సింగారం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా. రావుల కృష్ణ,డా.విజయలత దంపతులు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం రూ.5,000 విలువైన నోటు పుస్తకాలు, తెలుగు మరియు ఇంగ్లీష్ కాపీ రైటింగ్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా డా.రావుల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి పేరును తీసుకురావాలని అన్నారు. నేను కూడా ఈ పాఠశాలలో చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించానని, ప్రస్తుతం సెంట్రల్ యూనివర్సిటీ ప్రొపెసర్ గా విధులు నిర్వహిస్తున్నానని అన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎల్లప్పుడూ నా సహకారం ఉంటదని అన్నారు.విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, మీరు కూడా భవిష్యత్తులో పేద విద్యార్థులకు సహాయం అందించాలని కోరారు.ప్రధానోపాధ్యాయులు రూపావత్ గోప మాట్లాడుతూ తను చదువుకున్న పాఠశాలపై ప్రేమతో ఉదార సహాయం విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని, తమ మూలాలను మరువకుండా స్వగ్రామ పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన డా.రావుల కృష్ణయ్య, విజయలత దంపతుల సేవాభావం నిజంగా అభినందనీయం అన్నారు .ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వారు ఇలాంటి సేవా కార్యక్రమాలతో మరెందరికో ఆదర్శంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని అన్నారు.



# "సర్" సందేహాలపై సలహాల సహాయ కేంద్రాలు

**హెల్ప్‌డెస్క్ కేంద్రాలతో సందేహాల నివృత్తి : ఉప కమిషనర్ సమ్మయ్య**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ~ాజు~ా బడంగ్పేట్ పరిధిలోని 138 పోలింగ్ కేంద్రాల ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పూరణలో సహాయం అందించేందుకు మొత్తం 51 హెల్ప్‌డెస్క్ కేంద్రాలు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నట్లు ఉప కమిషనర్ సమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా పలు హెల్ప్‌డెస్క్ కేంద్రాలను సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లు, ఓటర్లకు అందుతున్న సేవలను పరిశీలించారు. హెల్ప్‌డెస్క్‌లకు వచ్చే ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాల పూరణలో పూర్తి సహకారం అందించడంతో పాటు, వారి సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా, ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్ప్‌డెస్క్ కేంద్రాలకు వచ్చే ప్రతి అర్హత కలిగిన ఓటరికి అవసరమైన మార్గదర్శకత్వం అందించి, ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని అధికారులను ఆదేశించారు.

# తిమ్మాజీపేటలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు సంబంధించిన డిజిటలైజేషన్ పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, ఎన్నికల జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న పనితీరును సమీక్షిస్తూ, ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన ఎమ్యూనరేషన్ ఫారాల స్వీకరణ, వాటి నమోదు, డేటా ఎంట్రీ, డిజిటలైజేషన్ పురోగతి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఫారాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు 24వ తేదీల్లోగా నిర్ణీత గడువులోపు డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైనదని, ప్రతి అధికారి బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డిఓ అర్చన తిమ్మాజీపేట తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

# సీసీ కెమెరాలే నేరాల నియంత్రణకు మూడో కన్ను: సీఐ పర్స రమేష్

**మందమర్రి, జూలై 8 (క్రైమ్ మిర్రర్):** పట్టణంలో నేరాల నియంత్రణ, వ్యాపారుల భద్రత కోసం ప్రతి దుకాణం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మందమర్రి సీఐ రమేష్ సూచించారు. బుధవారం ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో రోడ్డు పక్కన వ్యాపారం నిర్వహిస్తున్న దుకాణదారులు, వ్యాపారులతో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంతో పాటు, నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించి కేసులను త్వరగా ఛేదించేందుకు సీసీ ఫుటేజీ ఉపయోగపడుతుందని తెలిపారు.ఒక కెమెరాను దుకాణం లోపలి భాగానికి, మరో కెమెరాను రోడ్డువైపు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది, వ్యాపారులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వ్యాపారులు త్వరలోనే తమ దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.



# ఆంధ్ర--తెలంగాణ రాధా--రంగా మిత్రమండలి ధర్మ సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నారాయణ జయప్రకాశ్ నియామకం

**కూకట్ పల్లి, జూలై 08 (క్రైమ్ మిర్రర్) :** ఆంధ్ర--తెలంగాణ రాధా--రంగా మిత్రమండలి ధర్మ సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించిన సంస్థ వ్యవస్థాపకులు పన్నాస పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి)కు నారాయణ జయప్రకాశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ రంగా అభిమానుల సేవలో అంకితభావంతో పనిచేస్తానని, సంస్థ అభివృద్ధికి తన వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఆయన అరికెపూడి గాంధీని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ప్రజలకు, రంగా అభిమానులకు మరింత సేవ చేయాలని అరికెపూడి గాంధీ సూచిస్తూ ఆశీర్వదించారు. అలాగే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావును కలిసి ఆయన ఆశీర్వాదాలు కూడా పొందారు.



అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు, అభిమానులకు ఎల్లప్పుడూ సేవ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కోశాధికారి రొక్కం శంకర్ రావు, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు ద్రాక్ష వేణి, తెలంగాణ కార్యదర్శి దామెర్ల రామచంద్ర, శేరిలింగంపల్లి అధ్యక్షుడు సురేష్, నాగరాజన్, జిల్లెల దేవరాజులు, పార్థసారథి, రంగా



అభిమానులు అల్లూరి రామ్ రాజ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు నర్సింగ్ రావు, బిజెపి సీనియర్ నాయకుడు సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నారాయణ జయప్రకాశ్ సంస్థ అభివృద్ధికి, ప్రజా సేవకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని మరోసారి పునరుద్ఘాటించారు.

# వైఎస్సార్ ఆశయాలే ప్రజా సంక్షేమానికి మార్గదర్శకం- వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్




**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా శంకర్‌పల్లిలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య, మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్ మాట్లాడుతూ, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదల గృహ నిర్మాణం, విద్యార్థుల సంక్షేమం వంటి ఎన్నో ప్రజాహిత పథకాలతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించిన నాయకుడు వైఎస్సార్ అని పేర్కొన్నారు. నేటి తరం నాయకులు వైఎస్సార్ సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత చేరువగా ఉండాలని, ప్రజా సంక్షేమమే రాజకీయాల పరమావధి అనే ఆయన సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని చంద్రమోహన్ పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చేకూర్త గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ అశోక్, రఘునందన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, ప్రశాంత్, మల్లేష్, జగదీష్, బొల్లారం వెంకట్ రెడ్డి, మోహన్, సర్తాజ్, కావలి గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## టీయుడబ్ల్యూజె (ఐజేయు) భద్రాచలం డివిజన్

**కమిటీ ప్రమాణస్వీకారం..**

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 08:** కొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్ టియుడబ్ల్యుజె (ఐజేయు) డివిజన్ అధ్యక్షులుగా భూక్య రంజిత్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా పరుచూరి రవీందర్ కోశాధికారిగా బి.రాంబాబు ఉపాధ్యక్షులు గా పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ప్రజాదర్బార్ (జిల్లా బ్యూరో) కాటా సత్యం (సూర్య దినపత్రిక భద్రాచలం ఆర్సి ఇంచార్జి) మహేష్ (నమస్తే తెలంగాణ) సహాయ కార్యదర్శులుగా ఖాసీం (ఆంధ్రప్రభ) బి బాబు (తెలుగు ప్రభ) కార్యవర్గ సభ్యులుగా విజయ్ వినోద్, సతీష్ అనిల్ ఆర్ వెంకట్ శ్రీనివాసరావు గోసుల వెంకటేశ్వర్లు లు రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బుధవారం ప్రమాణస్వీ కారం చేసారు.రాష్ట్ర, జిల్లా కమిటీల సూచనలు సలహాలు మేరకు జర్నలిస్టు సమస్యలపై నిరం తరం పోరాడుతామని టియుడబ్ల్యు జే (ఐజేయు) సంఘానికి కట్టుబడి పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్ర మంలో ప్రజా దర్బార్ పత్రిక నుండి కొత్తగూడెం ఆర్సి ఇంచార్జ్ రాచకొండ నాగేశ్వరరావు, భద్రాచలం ఆర్సి ఇంచార్జి మండలోజు వీరాచారి, దుమ్ముగూడెం మండల రిపోర్టర్ నవీన్,టేకులపల్లి మండల రిపోర్టర్ సర్వే సు లు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కావేటి నాగార్జున...మూసాపేట్ డివిజన్ నూతన అధ్యక్షుడిగా తూమ్ సంతోష్

**కూకట్ పల్లి, జూలై 08 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కావేటి నాగార్జున, మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా తూమ్ సంతోష్ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు పాత్రికేయులు దాదే వెంకట్, పంతం వెంకటేష్, ఆర్కే రాజు, కుల్ల రాజు మూసాపేట్ లోని వారి కార్యాలయంలో కలిసి శు భాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ బాధ్యతను నాకు అప్పగించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నాపై ఉంచిన విశ్వాసానికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, నా రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన ప్రతి నాయకుడు, కార్యకర్త, మిత్రుడు, శ్రేయోభిలాషి, కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే నా రాజకీయ ప్రయాణానికి మార్గదర్శకాలు అని అన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. నాపై విశ్వాసం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సేవలో, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని హామీ ఇచ్చారు.



# బడుగు, బలహీన వర్గాలకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు మరువలేనివి

**పాపి రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి**



**కూకట్ పల్లి, జూలై 08 (క్రైమ్ మిర్రర్) :** నిరుపేదలకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఆయన నిలిచిపోయారని పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. మహానేత, దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా తెట్టెబావి ఆనంద్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డినగర్, వెంకటేశ్వర నగర్ డివిజన్ లో గల వైయస్సార్ విగ్రహానికి శ్యామల వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి, కారుమూరి వెంకట్ రెడ్డి, వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి రాజీవ్, వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.చంద్ర రెడ్డి, ఆస్బెస్టాస్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేష్, సెంట్ ఆంటోనీ స్కూల్ ప్రిన్సిపల్ జీవన్ ప్రసాద్, కె.రమణా రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ స్కూల్ ప్రీతం, ప్రసాద్ రావు, ప్రమోద్, ఆంజనేయులు, లక్ష్మణ్, విక్కీ, సునీల్, ఇర్మియ, లక్ష్మి మనమ్మ, సులోచన, నర్సింగ్ రావు తదితరులు పాల్గొని వైస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిన వైయస్ఆర్



**డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి దూరదృష్టికి, ప్రజా సంక్షేమ పాలనకు చిరస్మరణీయ చిహ్నాలు**
**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, జూలై 08 (క్రైమ్ మిర్రర్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్ష్యులు రాజేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో వైయస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరై వైయస్ఆర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేదవాడి ఇంట్లో ఆరోగ్యానికి భరోసా ఇచ్చిన "ఆరోగ్యశ్రీ" ప్రాణాపాయంలో ఉన్నవారికి ఆశాకిరణమైన "108 అంబులెన్స్" ఆకలితో అలమటించే కుటుంబాలకు అండగా నిలిచిన "రూ.2 బియ్యం" ఇవన్నీ ఒక నాయకుడి పాలన కాదు, ఒక తండ్రి ప్రేమకు నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, నిజమైన 'ఇందిరమ్మ రాజ్యాన్ని' పేదవాడి గడప వరకు చేర్చిన ఆయన పాలన మాకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన మహానేతగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నంతకాలం ప్రజల కోసం జీవించారు, అధికారాన్ని విడిచినా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి సేవ చేయాలనే ఆయన ఆశయాలను ప్రతి ప్రజాప్రతినిధి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కుల దేశాల్, ఎండీ మొయిజ్, సాధు ప్రతాప్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్షులు కలికోట శంకర్, దెండి అరవింద్ రెడ్డి, స్వరూప గౌడ్, గూడెపు నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్ష్యురాలు మారుతీ, జహంగీర్, బండి సుధా, పవన్, జిబిన్, ఆదిత్య, అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కూకట్ పల్లిలో రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్

**జేఎన్టీయూ, కూకట్ పల్లి వై జంక్షన్లలో ట్రాఫిక్ పరిస్థితులపై ఉన్నతాధికారుల సమీక్ష**
**ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా ట్రాఫిక్ నిర్వహణలో సరికొత్త మార్పులు**

**కూకట్ పల్లి, జూలై 08 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి పరిధిలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం దిశగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చర్యలు వేగవంతం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్రైత్ సింగ్, ఐపీఎస్, డీసీపీ ట్రాఫిక్-2 శేషాద్రి రెడ్డి, అదనపు డీసీపీ ట్రాఫిక్-2 వీరన్న, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్యతో కలిసి బుధవారం జేఎన్టీయూ జంక్షన్ తోపాటు కూకట్ పల్లి వై జంక్షన్‌ను ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా రెండు ప్రధాన కూడళ్లలో నెలకొంటున్న ట్రాఫిక్ రద్దీ, వాహనాల రాకపోకలు, సిగ్నల్ నిర్వహణ, పీక్ అవర్స్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ట్రాఫిక్ సిబ్బంది నుంచి స్థానిక పరిస్థితులపై వివరాలు తెలుసుకుని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చేపట్టాల్సిన తక్షణ, దీర్ఘకాలిక చర్యలపై సమీక్ష నిర్వహించారు. వాహనదారులకు ఇబ్బందులు తగ్గేలా సిగ్నల్ వ్యవస్థలో అవసరమైన మార్పులు, ట్రాఫిక్ ప్రవాహాన్ని మరింత సులభతరం చేసే చర్యలు, సిబ్బంది సమర్థ వినియోగంపై అధికారులు పలు కీలక సూచనలు చేశారు. నగర ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా ట్రాఫిక్ నిర్వహణలో మరింత సమర్థవంతమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**ఆత్మకూరు(ఎం),జూలై08/క్రైమ్ మిర్రర్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందడి అనంతరెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా,సీనియర్ నాయకులు యాస లక్ష్మారెడ్డి, బత్తిని ఉప్పలయ్య,దీగోజు నరసింహచారి,నోముల వెంకట్ రెడ్డి,తండ శ్రీశైలం,భాషబోయిన పాపయ్య,ఎగిరి యాదగిరి, కట్టెకోల హనుమంతు,నాగం లక్ష్మారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,మరియు మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు:తాసిల్దార్ సతీష్ కుమార్ శర్మ




**మందమర్రి టౌన్ జులై 08 క్రైమ్ మిర్రర్:** అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంపిక చేసినట్లు మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో అమలు చేస్తున్న డబుల్ బెడ్రూం గృహ పథకంలో సొంత ఇల్లు లేని అర్హులకే ఇళ్లను కేటాయించామని పేర్కొన్నారు. కేటాయింపుల్లో ఎవరైనా అనర్హులు ఉన్నట్లు ఎవరికైనా సమాచారం ఉంటే సంబంధిత ఆధారాలతో మండల తహసిల్దార్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు కానీ, దరఖాస్తు కానీ సమర్పించాలని సూచించారు. అలాంటి ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేపట్టి అనర్హులుగా తేలితే వారి పేర్లను జాబితా నుంచి తొలగించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డబుల్ బెడ్రూం ఇల్లు ఇప్పిస్తామని చెప్పి కొందరు ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాంటి వ్యక్తుల మాటలను నమ్మి ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కేటాయింపుకు సంబంధించి ఏవైనా సందేహాలు కానీ ఫిర్యాదులు ఉంటే నేరుగా తహసిల్దార్ కార్యాలయాన్ని కానీ, మున్సిపల్ కార్యాలయంలో కానీ సంప్రదించాలని సూచించారు.

## ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ తరపున రైతు భరోసా సంబరాలు



**ఆత్మకూరు(ఎం),జూలై08/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా 9 రోజుల్లో 9వేల కోట్లు రైతుల ఖాతాలలో నిధులను విడుదల చేయడం జరిగింది.కావున వారి కృషిని గుర్తిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందడి అనంతరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్, సీనియర్ నాయకులు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి జనయికోడె నగేష్,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా,సీనియర్ నాయకులు యాస లక్ష్మారెడ్డి, బత్తిని ఉప్పలయ్య,దీగోజు నరసింహచారి,నోముల వెంకట్ రెడ్డి,తండ శ్రీశైలం, భాషబోయిన పాపయ్య,ఎగిరి యాదగిరి, కట్టెకోల హనుమంతు,నాగం లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,మరియు మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మరువలేనివి



**డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం**
**టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, జులై 08 (క్రైమ్ మిర్రర్) :** దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రి నగర్ మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో, అల్లాపూర్ వాజిద్ పాషా ఆధ్వర్యంలో, కెపిహెచ్‌బి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రశాంత్ నగర్ నాగార్జున, రమణ ఆధ్వర్యంలో, ఆంజనేయ నగర్ లో శంకర్ ఆధ్వర్యంలో ఆంప్రాంతాల్లో నిర్వహించిన జయంతి కార్యక్రమాలకు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించి కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ద్వారా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, మహానేత చూపిన బాటలోనే ప్రజాసేవ కొనసాగిస్తామని బండి రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించారు.ం

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి

**వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న**
**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, జూలై 08 (క్రైమ్ మిర్రర్) :** ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్, రహదారి సంఖ్య--11, బీ బ్లాక్‌లో వైఎస్సార్ వీరాభిమాని తెట్టెభావి ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన కేక్‌ను కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేశారని కొనియాడారు. ఆయన ప్రజాసేవ, సంక్షేమ పాలన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకల్లో ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఆపాల వెంకట్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజు, చందు, డివిజన్‌కు చెందిన ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలి, ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లకు, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టిడబ్ల్యు?యఎఫ్--సిఐటీయూ) ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా బుధవారం సులేమాన్ నగర్ క్రాస్ రోడ్ వద్ద ప్లే కార్డ్స్ ల తో నిరసన కార్యక్రమం ఏఐఆర్‌టిడబ్ల్యు?యఎఫ్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఆరిఫ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టిడబ్ల్యు?యఎఫ్) యూనియన్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి కాలే రాజు హాజరు కావడం జరిగింది. ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురులు ధరలు తగ్గుతున్న కేంద్ర ప్రభుత్వం దేశంలో ఇంధన ధరలను పెంచి వాహనరంగంపై సామాన్య ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు . కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకు బిజెపి ప్రభుత్వం ఇలా ప్రజల జేబులు ఖాళీ చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వము మొన్నటికి మొన్న ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్ పై 3 రూపాయలు, డీజిల్ పై 3 రూపాలు పెంచింది , అట్లాగే ఈరోజు పెట్రోల్ పై 80 పైసలు , డీజిల్ పై 80 పైసలు మళ్లీ నాలుగు రోజుల వ్యవధిలోనే పెంచింది అని ఆరోపించారు ఇలా 4 రూపాయలు పెట్రోల్ , డీజిల్ ధరలు పెంచడం మూలంగా ఈరోజు రవాణా రంగం ఆటో, ట్రాలీ , క్యాబ్ , డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు, కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులు ఆదాని అంబానీ కొరకు 4 లేబర్ కోడ్స్ ను అమలు చేసిందని , కార్మికుల పొట్ట కొడుతుందని విమర్శించారు. వెంటనే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు . ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు వల్ల వందమంది



ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు కారు ట్రావెల్స్ , ఆటో, ట్రాక్టర్ , లారీ వాహనాలకు గిరాకి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు అని ఈ తరుణంలో ములిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు చందనంగా ధరలు పెంచడం తయారైందని ఈ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు . పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని , రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్, రేట్లను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని , ఓలా, ఉబర్, రాపిడో, పోర్టర్ లాంటి ప్రైవేట్ సంస్థలను రద్దుచేసి, ప్రభుత్వమే టిఎస్ యాప్ ను తీసుకొచ్చి డ్రైవర్లకు అనుగుణమైన రేట్లు ఇవ్వవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ తదితరులు పాల్గొన్నారు.





# మంచినీటిలో డ్రైనేజీ నీరు కలుస్తున్నా అధికారులు పట్టించుకోరా..?

**బండ్లగూడ జాగీరు బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగని రవికుమార్**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మంచినీటిలోకి డ్రైనేజీ నీరు కలుస్తుండడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని బండ్లగూడ జాగీరు బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగని రవికుమార్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాళీ మందిర్ 122 డివిజన్ గవర్నమెంట్ స్కూల్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా స్ట్రీట్ నెంబర్ 2లో డ్రైనేజీ వాటర్ మంచినీటి పంపులోకి వెళ్తుందన్నారు. ఈ వాటర్ పది కాలనీలకు సప్లై అవుతుందన్నారు. గత 20 రోజులుగా ఫిర్యాదులు చేసిన మున్సిపల్ అధికారులు ఇప్పటి వరకు పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఉన్నాడా లేడా కూడా మాకైతే తెలియడం లేదన్నారు. ఈ సమస్యపై చిన్నారులు, వృద్ధులు మహిళలు ఎంతో ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారన్నారు. ఇళ్లల్లోకి వెళ్లేందుకు కూడా వీలు లేకుండా రోడ్డు మొత్తం ఈ డ్రైనేజీ నీటితో బ్లాక్ అయి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# మైలార్‌దేవ్‌పల్లిలో రేషన్ బియ్యం, గోధుమల అక్రమ నిల్వలు గుర్తింపు

**నిందితుడి అరెస్ట్?...**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యం, గోధుమలను అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్? చేశారు. బుధవారం నిర్వహించిన ఈ దాడిలో భారీ మొత్తంలో రేషన్ సరుకులను స్వాధీనం చేసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న ఒక గదిలో ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచి అమ్ముతున్నట్లు సమాచారం అందిందన్నారు. దీంతో అప్రమత్తమై సదరు గదిపై ఆకస్మాత్తుగా దాడి చేశామన్నారు. ఆ సమయంలో అక్కడ తనిఖీ చేయగా కొన్ని సంచులలో రేషన్ బియ్యం, మరకొన్ని సంచులలో గోధుమలు నిల్వ ఉంచినట్లు గుర్తించారు. నిందితుడు ఫలక్‌నూమా ప్రాంతానికి చెందిన మీర్ అహ్మద ఆలీని అదుపులోకి తీసుకున్నారు. గత కొంత కాలంగా వివిధ కాలనీలలోని ప్రజల వద్ద నుంచి ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యం, గోధుమలను చాలా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నట్లు నిందితుడు విచారణలో అంగీకరించాడన్నారు. ఆ తరువాత వాటిని ఎక్కువ ధరకు ఇతరులకు అమ్ముకుంటూ అక్రమంగా డబ్బులు సొంపదిస్తున్నట్లు తేలిందన్నారు. ఈ దాడిలో నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యం, అలాగే నాలుగు క్వింటాళ్ల గోధుమలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాదర్ గూడ రైతుల కు న్యాయం చేయకుండా బలవంతంగా రైతుల భూములను తీసుకుంటే రైతుల తరఫున సిపిఐ పోరాటం కొనసాగిస్తుంది



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రైల్వే టెర్మినల్ కోసం బస్టాండ్, రోడ్ల కోసం పంటలు పండించే బాదర్గూడ రైతుల భూములను నిబంధనలకు విరుద్ధంగా లోపాయి కారు ఒప్పందంతో రైతులను మోసం చేసిన, రైతులకు అన్యాయం చేసిన, సిపిఐ బాదరగూడ రైతుల తరఫున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి తో కలిసి ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల కింద సుమారు 650 ఎకరాలు ప్రభుత్వం ఆనాడు పేదలకు భూములను ఇచ్చింది ఆనాటి నుండి నేటి వరకు రైతులు ఆ భూములలో పంటలు పండించుకుంటూ జీవిస్తున్నారు. వారిలో సగం మందికి పట్టాలు లేకపోయినా అనుభవిస్తున్నారు ఇప్పుడు ఉన్న అధికారులు పట్టాలు ఉన్న వారికి మాత్రమే ప్రభుత్వం నుండి సహకారం ఉంటుందని పట్టాలు లేని వారికి ఎలాంటి సహకారం ఉండదని చెప్పడం బాధాకరమని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు ఎలాంటి పక్షపాత ధోరణలు ప్రదర్శించకుండా ప్రభుత్వాన్నిబంధనలను ఉల్లంఘించకుండా పేద రైతులకు అందరికీ సమన్యాయం జరిగే విధంగా చూడాలని పర్వతాలు కోరారు. రైతులకు అన్యాయం జరిగితే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వారి తరఫున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు



# బృందావన్ కాలనీలో ఎస్ఐఆర్‌ను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. బృందావన్ కాలనీలో కొనసాగుతున్న భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రత్యేక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని తెలుసుకున్నారు. ఎన్యూమరేషన్ ఫారంను సరైన విధంగా ఎలా నింపాలి, ఓటర్ల వివరాలను ఎలా నమోదు చేయాలి, అలాగే 2002 నాటి ఓటరు జాబితాను ఆధారంగా తీసుకుని వివరాలను సేకరించే విధానం గురించి కార్యకర్తలు, సంబంధిత సిబ్బందికి సమగ్రంగా అవగాహన కల్పించారు. అలాగే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రతి అర్హుడి వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైనదని, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని అవసరమైన వివరాలను సమర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జి.పాండుయాదవ్, రావుల భాస్కర్, శివరాజ్, బబ్లూ, శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొరివి గణేష్

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంటెస్టెడ్ కార్పొరేటర్ కొరివి గణేష్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ 123 డివిజన్ బైరాగిగూడ, గంధంగూడలోని ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో ఆయన సొంత నిధులతో విద్యార్థులకు 250 ప్లేట్స్, వాటర్ అండ్ మిల్క్ తాగడానికి 250 గ్లాసెస్ అందజేశారు. ఈ సందర్భంగా కొరివి గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తున్నానన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అందరూ తమవంతు బాధ్యతగా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ 121, 122. 123 డివిజన్స్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్, ఏ--బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్, బోగల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ నేత, మాజీ ఉపసర్పంచ్ తనయుడు లక్ష్మణ్, ఎస్.శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ట విష్ణు, పి.ఎస్.కుమార్, రాజారాం, శివకుమార్, యూత్ కాంగ్రెస్ మెంబర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి

**మంచిర్యాల, జూలై 8 క్రైమ్ (మిర్రర్):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. బుధవారం నెన్నెల మండల కేంద్రం, మందమర్రి పట్టణంలోని జోన్--1, జోన్--2 ప్రాంతాలను తహసీల్దార్లతో కలిసి సందర్శించి బూత్ స్థాయి అధికారుల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ పూర్తయ్యిందని, వాటిలో నమోదు చేసిన వివరాలను తిరిగి సేకరించి త్వరితగతిన డిజిటలైజ్ చేయాలని సూచించారు. వాలంటీర్లు, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్ల సహకారంతో ఓటర్లకు ఫారాల నమోదుపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం మందమర్రి, నెన్నెల, బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి సాదా బైనామా దరఖాస్తులు, భూభారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, భూ సేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో ఒక్కో కేంద్రంలో 1,200 మందికి మించకుండా ఓటర్లను కేటాయించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరగా పరిష్కరించాలని, భూభారతి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ తదితర భూ సేవలను వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించి, అర్హులకు సర్టిఫికెట్లు జారీ చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మణికొండ అల్కాపూర్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ మూడవ వార్షిక బ్రహ్మోత్సవాలు

**- కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్**

**- వెండి గర్భగుడి తలుపుల ప్రారంభోత్సవం**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నెక్నాంపూర్ డివిజన్ పరిధిలోని అల్కాపూర్లో వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మూడవ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు నాగారాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయంలోని గర్భగుడికి నూతనంగా ఏర్పాటు చేసిన వెండి తలుపులను వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు నాగారాజు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యేప్రకాశ్ గౌడ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీ సీతారామచంద్ర స్వామివారి అనుగ్రహంతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించే శక్తి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారీ మల్లేశ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి, కీర్తిలతా గౌడ్,నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాల్ రెడ్డి, ఏర్పుల కుమార్, నాయకులు పుల్లారావు, హరి, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 9-7-2026


# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

**జన్నారం, దండేపల్లిలో కలెక్టర్ కుమార్ దీపక్ విస్తృత పర్యటన**



**మంచిర్యాల, జూలై 8 (క్రైమ్ మిర్రర్ ):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం జన్నారం, దండేపల్లి మండలాల్లో పర్యటించిన ఆయన పాఠశాలలు, ఆశ్రమ విద్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి పనితీరును సమీక్షించారు.జన్నారం మండలం అక్కపల్లిగూడ మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలలో బోధనా విధానం, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజన వంటశాల, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పొనకల్ గ్రామంలోని భవిత వనరుల కేంద్రం, మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల నమోదు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు తరగతి గదులు, మూత్రశాలలు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వంటశాల, ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. కవ్వాల్ గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ రిజిస్టర్, వార్డులు, మందుల నిల్వలు, పరిశుభ్రతను పరిశీలించారు. విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి, ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై సమీక్ష నిర్వహించారు. భూభారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ఈ నెల 24లోగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి వేగవంతం చేయాలని ఆదేశించారు.అనంతరం దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, ఓపీ సేవలు, మందుల నిల్వలు పరిశీలించారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, నీటిని కాచి చల్లార్చి వడపోసి తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన్నారం తహసీల్దార్ బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మణికొండ డివిజన్‌లో అనుమానాస్పద ఓటరు నమోదులపై సంబంధిత బిఎల్ఓలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మణికొండ డివిజన్‌లో వెలుగులోకి వచ్చిన అనుమానాస్పద ఓటరు నమోదుల వ్యవహారంలో దరఖాస్తులు సమర్పించిన వ్యక్తులను మాత్రమే కాకుండా, వాటిని పరిశీలించి ఆమోదించిన సంబంధిత బిఎల్ఓల పాత్రపై కూడా సమగ్ర విచారణ జరపాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా, కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ వాసిరెడ్డి నరేష్ డిమాండ్ చేశారు. ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్నవారికే ఆమోదం ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత బిఎల్ఓలదేనని ఆయన పేర్కొన్నారు. ఒకే మొబైల్ నంబర్‌పై పెద్ద సంఖ్యలో ఓటర్లు నమోదైనట్లు గుర్తించిన నేపథ్యంలో, ఈ దరఖాస్తులు ఏ విధంగా పరిశీలించబడ్డాయి, ఎలాంటి ఆధారాలతో ఆమోదించబడ్డాయనే అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కొంతమంది బిఎల్ఓలు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం లేదా రాజకీయ ప్రభావానికి లోనయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, ఈ కారణంగా అనుమానాస్పద ఓటరు నమోదులకు అవకాశం కలిగి ఉండవచ్చనే సందేహాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరారు. విచారణలో ఏ బిఎల్ఓ అయినా ఉద్దేశపూర్వకంగా నిబంధనలను ఉల్లంఘించి నట్లు, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు లేదా అక్రమ ఓటరు నమోదులకు సహకరించి నట్లు తేలితే, వారిని తక్షణమే సస్పెండ్ చేసి శాఖాపరమైన మరియు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే బాధ్యులపై ఆదర్శప్రాయమైన చర్యలు తీసుకోవడం అత్యవసరమని అన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు అధికారిక ఫిర్యాదు చేయనున్నట్లు వాసిరెడ్డి నరేష్ తెలిపారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడేందుకు ఓటరు జాబితాను పూర్తిగా ప్రక్షాళన చేసి, అక్రమ నమోదులను తొలగించాలని ఆయన కోరారు.



# హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి

**ఖమ్మం తిరుమలాయపాలెం జూలై 8 (క్రైమ్ మిర్రర్ ):** హైదరాబాదు లోని ఎం సి ఆర్ హెచ్ డి ఆర్ లో తెలంగాణ ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి ని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రవాస తెలంగాణ కాంగ్రెస్ కార్యకలాపాలు, ఎన్నారైలను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేసే అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవాస తెలంగాణ ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లేందుకు తమవంతు సహకారం అందిస్తామని హేల్మారెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగగా, పలువురు కాంగ్రెస్ నాయకులు, ఎన్నారై సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# కొంగర లో మరో విగ్రహం లభ్యం.

**ఖమ్మం జులై 08( క్రైమ్ మిర్రర్ ):** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కొంగర గ్రామంలో బుధవారం మరో విగ్రహం లభ్యమైంది. రఘునాథ్ భట్టర్ అనే రైతు పొలంలో మట్టి చదును చేస్తుండుగా... మంగళవారం 200 ఏళ్ల నాటి విగ్రహం బయటపడిన విషయం తెలిసిందే... అదే ప్రాంతంలో బుధవారం వ్యవసాయం పనులు చేస్తుండుగా శివుడు విగ్రహం బయటపడింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పురాతన కాలం నాటి విగ్రహం లభించిన చోట ఒక పెద్ద గ్రామంలో ఉండేదని...ఇంకా ఇక్కడ మరో 5 విగ్రహాలు ఉండే అవకాశం ఉందని పలువురు వేదపండితులు, అర్చకులు పేర్కొంటున్నారు. ఆ ప్రాంతం అంతా దేవాలయాలు, పెద్ద గ్రామం ఉంటుందని.. గ్రామస్తులు. చర్చించుకుంటున్నారు. అయితే ఈ ప్రాంతం ను పురావస్తు శాఖ. దేవాదాయ శాఖ అధికారులు సందర్శించి... పురాతన కాలం నాటి విగ్రహాలు, సంపద లభించే అవకాశాలు ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఒకే చోట రెండు పురాతన విగ్రహాలు లభ్యం కావటంతో స్థానికులు పెద్ద సంఖ్యలో చేరుకుని పూజలు చేస్తున్నారు.

# నార్సింగి పరిధిలో ప్రజా సమస్యలపై అధికారుల ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్

**త్వరితగతిన పరిష్కరిస్తామని డిప్యూటీ కమిషనర్ హామీ**




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** హాల్‌మార్క్ విసినియా, మై హోమ్ అవతార్, జయభేరి సమ్మిట్ నివాస ప్రాంతాలలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై నార్సింగి డిప్యూటీ కమిషనర్ లక్ష్మా రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఆయన తన అధికారిక బృందంతో కలిసి ఆయా ప్రాంతాలలో క్షేత్రస్థాయి పరిశీలన (ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్) చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక నివాసితులు తాము ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముస్కి సరస్సులోకి మురుగునీరు చేరడం వల్ల పరిసర ప్రాంతాలు కలుషితమవుతున్నాయని, దీనిని వెంటనే నిలిపివేయాలని ముస్కి సరస్సు పరిరక్షణ బృందం అధికారులను కోరింది. దీనిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ లక్ష్మా రెడ్డి ఈ సమస్యకు తాత్కాలిక, శాశ్వత పరిష్కారాలను అందిస్తామని నివాసితులకు హామీ ఇచ్చారు. గత నాలుగు సంవత్సరాలుగా అనుమతులు, బాధ్యతల నెపం వల్లే రహదారి పనుల్లో ఎలాంటి పురోగతి లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఎలాంటి ఆలస్యం చేయకుండా, కనీసం స్థానిక ఆలయం వరకు అయినా వెంటనే రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద నరకప్రాయమైన పరిస్థితులు, మై హోమ్ అవతార్ జంక్షన్ పరిసర ప్రాంతాల నివాసితులు ప్రధానంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల ముందుంచారు. అస్తవ్యస్తంగా మారిన రహదారుల కారణంగా విపరీతంగా దుమ్ము లేవడం, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో దోమల ఉధృతి పెరిగి, అనారోగ్య సమస్యలు తలెత్తడం, సముద్రా, ఫీనిక్స్ వెంచర్స్ వైపు తగిన సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించకపోవడం, సముద్రా సంస్థ వర్షపు నీటి కల్వర్టును మూసివేయడం వల్ల, స్వల్ప వర్షానికే నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం కలగడం వివరించారు. త్వరలోనే సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సృజన ఈ ప్రాంతంలో పర్యటించనున్న నేపథ్యంలో, ఆ పర్యటనలో కేవలం పోలీసు శాఖే కాకుండా హెచ్‌ఎమ్‌డబ్ల్యూఎస్‌ఎస్‌బి, హెచ్‌ఎమ్‌డిఏ, హెచ్‌జిసిఎల్ అధికారులు కూడా తప్పనిసరిగా పాల్గొనాలని స్థానికులు కోరారు. ఒకే సమస్య పరిష్కారం కోసం ప్రజలు ప్రతి శాఖ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మేము జీహెచ్‌ఎంసీ కి క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తున్న బాధ్యతగల పౌరులం. మా ప్రాంతంలో ప్రాథమిక సౌకర్యాలు కల్పించడం, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కుదిర్చి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జీహెచ్‌ఎంసీ కనీస బాధ్యత అని ముస్కి సరస్సు పరిరక్షణ బృందం మరియు స్థానిక కాలనీల నివాసితులు స్పష్టం చేశారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు సోమ శ్రీనివాస్ అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా శివరాంపల్లిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకోని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.ప్రభాకర్‌రెడ్డి, దుర్గప్రసాద్, బాలరాజుయాదవ్, ఏటి నాగరాజు, కిఓర్, రాయదు, విజయ్, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** వట్టినాగులపల్లి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వట్టినాగులపల్లి గ్రామ పెద్దలు దుల్చన్ శిపాల్‌సింగ్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గొల్ల నాగేష్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ రాగం సురేష్‌యాదవ్, తారా సింగ్, కుమ్మరి చంద్రయ్య, కొండె కృష్ణయాదవ్, కుమ్మరి శేఖర్, బుడాల అరుణ్‌ముదిరాజ్, గోరెంకాల నర్సింహ్మాముదిరాజ్, మంగలి యాదగిరి, మొద్దు సాయిరామ్‌ముదిరాజ్, కొండె సాయియాదవ్, భాపన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోఇద్దరు అసిస్టెంట్ కుక్స్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్షాకోట్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో పని చేసేందుకు ఇద్దరు అసిస్టెంట్(కుక్స్)ల పోస్టులకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలపారు. ఈ నెల 15వ తేదీ లోపు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 7వ తరగతి పాసై ఉండాలని సూచించారు. నెలకు వేతనం 9,750 అందించనున్నట్లు వివరించారు. మరింత పూర్తి సమాచారం కోసం ఫోన్ నెంబర్ 9676769280లో సంప్రదించాలని కోరారు.

# కాకరవాయి మత్స్యకార సంఘంలో చేపల వేట వివాదం.. ఇరు వర్గాల మధ్య ఘర్షణ

**పలువురికి గాయాలు**



**ఖమ్మం తిరుమలాయపాలెం జూలై 8 (క్రైమ్ మిర్రర్ ):** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి కాకరవాయి మత్స్యకార సంఘంలో చేపల వేట అంశం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. బుధవారం మద్దుల చెరువులో చేపలు పట్టే విషయంలో సంఘానికి చెందిన రెండు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని, అది ఘర్షణగా మారింది. ఈ ఘటనలో ఇరు వర్గాలకు చెందిన పలువురికి గాయాలు కాగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు గొడవకు కారణం మత్స్యకార సంఘ అంతర్గత విభేదాలేనని ఇరు వర్గాలు పరస్పరం ఆరోపిస్తున్నాయి. గత మూడు సంవత్సరాలుగా సంఘంలో నెలకొన్న వివాదాల కారణంగా కాకరవాయి చెరువుల్లో చేపల వేట సక్రమంగా సాగడం లేదని స్థానిక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఘటన అనంతరం ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# రాత్రి9:00 దాటిన తర్వాత ఉప్పల్ నల్ల చెరువు నుండి భువనగిరి మోత్కూర్ వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది





ప్రయాణికుల,ప్రజల సహనాన్ని పరీక్షిస్తుందా ఈ టిజిఎస్ఆర్టీసీ అంటున్న ప్రయాణికులు

**ఆత్మకూరు(ఎం),జూలై08/క్రైమ్ మిర్రర్:** టిజిఎస్ఆర్టీసి హైదరాబాద్ నుండి భువనగిరి,ఆలేరు, మోత్కూర్,తిర్మలగిరి,జనగాం, వరంగల్ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు డీలక్స్,లగ్జరీ, కొన్ని ఎక్స్ప్రెస్ బస్సులు 163వ నెంబర్ జాతీయ రహదారిపై నుంచే వెళుతున్నారని బోనగిరి బస్టాండ్ లోకి ఆలేరు బస్టాండ్ లోకి మరియు జనగాం బస్టాండ్ లోకి రాకుండానే,ఆపకుండా నాన్ స్టాప్ గా హైవే మీదుగానే మధ్యలో ఉన్న ఈబస్టాండ్లలోకి రాకుండానే వెళ్తున్నారని స్థానికులు వాపోతున్నారు.ఈ నేపథ్యంలో భాగంగా ఉప్పల్ నల్లచెరువు బస్టాండ్ ప్రాంగణంలో నిల్చుని ఉన్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మంగళవారం రోజు రాత్రి 9:00 గంటలు దాటినా తర్వాత భువనగిరి, మోత్కూర్, ఆలేరు, జనగాం, వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులు వారివారి ప్రాంతాలకు చేరుకోవడానికి చాలాచాలా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రాత్రి వేళ 9:00 దాటిన తరువాత ఇలాంటివి పరిస్థితులు కన్పిస్తున్నాయి అనేది ప్రయాణికులు ఆరోపణలు చేస్తున్నారు.ప్రభుత్వం అధికారులు ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని మార్పులు చేర్పులు చేయాలని కోరుతున్నారు. ప్రజాప్రభుత్వం ప్రజల ప్రభుత్వంలో ప్రజల శ్రేయస్సును కాంక్షించాలి కానీ ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని కోరుతున్నారు.



## పాలకవీడులో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ , పాలకీడు :** పాలకవీడు మండల పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల శాఖ అధ్యక్షులు కొండ బాలకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సంఘంగా పిఆర్టియు నిలుస్తోందని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు అభివృద్ధికి తోడ్పడుతున్న పిఆర్టియు సంఘాన్ని బలోపేతం చేస్తున్న సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. జూలై 15 నుంచి ఉపాధ్యాయులకు ఈహెచ్ఎస్ కార్డులు అందనున్నాయని, అలాగే పిఆర్సి అమలు, పాత పెన్షన్ విధానం సాధన కోసం సంఘం తరఫున కార్యాచరణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాలకవీడు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇంజమూరి కాటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ యూసుఫ్, అనంతగిరి మండల శాఖ అధ్యక్షులు మహమ్మద్ జహీర్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి గంధం ధర్మరాజు, రాష్ట్ర శాఖ బాధ్యులు ప్రగడ శేఖర్, పిఆర్టియు సీనియర్ సభ్యులు మొక్క రమేష్, నాగరాజు, క్రాంతి, తిరుపతి, వినోద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరాల అదుపునకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం అవసరం:సిఐ రమేష్



**మందమర్రి టౌన్ జులై 08 క్రైమ్ మిర్రర్:** పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ వ్యాపారస్తుల భద్రతే ధ్యేయంగా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్,సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం రోడ్డు పక్కన గల దుకాణదారులతో, వ్యాపారస్తులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార సముదాయాలు, ముఖ్య కూడళ్ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు వాటి ప్రాధాన్యతపై సుదీర్ఘంగా చర్చించామన్నారు.ఈ సమావేశంలో మందమర్రి సిఐ రమేష్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల అదుపునకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్క వ్యాపారస్తుడు తమ దుకాణాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఉండడం వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు భయపడతారని, తద్వారా నేరాలు చాలా వరకు తగ్గుముఖం పడతాయని తెలిపారు.ఏదైనా దురదృష్టవశాత్తూ నేరం లేదా దొంగతనం జరిగితే, నిందితులను త్వరగా గుర్తించడానికి కేసులను వేగంగా ఛేదించడానికి ఈ సీసీ ఫుటేజ్ పోలీసులకు “మూడో కన్ను” లాగా ఉపయోగపడుతుందని వివరించారు. రాత్రి సమయాల్లోనూ, అలాగే రద్దీగా ఉండే వేళల్లోనూ షాపుల వద్ద నిఘా ఉంచడం ద్వారా వ్యాపారస్తులకు, వారి సొమ్ముకు పూర్తి రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. కెమెరాలను అమర్చేటప్పుడు ఒక కెమెరా దుకాణం లోపలి భాగాన్ని, మరొక కెమెరా రోడ్డుపై వెళ్లే వాహనాలు, వ్యక్తులు స్పష్టంగా కనిపించేలా బయటి వైపునకు అమర్చాలని సూచించారు. ఈ సదస్సులో మందమర్రి పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక రోడ్డు పక్కన వ్యాపారం నిర్వహించుకునే దుకాణదారులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసుల పిలుపునకు సానుకూలంగా స్పందించిన వ్యాపారస్తులు, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తమ వంతు సహకారంగా త్వరలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటామని పోలీస్ అధికారులకు హామీ ఇచ్చారు.

## ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి పథంలో వలిగొండ మోడల్ స్కూల్

**వలిగొండ జులై 8 (క్రైమ్ మిర్రర్ ):** పేద విద్యార్థుల కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్ స్కీం కింద 2013 లో వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో గవర్నమెంట్ మోడల్ స్కూల్ నిర్మించారు.అప్పటినుండి కనీస మెయింటెనెన్స్ చూడని గత ప్రభుత్వం గత ఎమ్మెల్యే పేద విద్యార్థుల పై నిర్లక్ష్యం వలన స్కూల్లో కనీస అవసరాలు కూడా సమకూర్చలేదు. కానీ మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద విద్యార్థుల కోసం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి సమస్యలు తీసుకెళ్లగా వెంటనే స్పందించి స్వయంగా వచ్చి స్కూల్ ని సందర్శించి స్కూల్ మొత్తానికి కావలసిన అవసరాలను మొత్తం చేపించమని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అభివృద్ధి కార్యక్రమాలు చకచకా ప్రారంభమై తుది దశకు చేరుకున్నాయి. కావున పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఇచ్చిన హామీని నెరవేర్చిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వలిగొండ గ్రామపంచాయతీ ఆరో వార్డు సభ్యుడు బత్తిని చిన్న నాగేష్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.





## పిఎసిఎస్ నూతన చైర్మన్ వైస్ చైర్మన్ ను సన్మానించిన విబి జిరామ్ జి ఉద్యోగస్తులు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పిఏసిఎస్ నూతన చైర్మన్ భీమిరెడ్డిని వైస్ చైర్మన్ అశోక్ కుమార్ ను కుల్కచర్ల విబి జీరామ్ జి ఉద్యోగస్తులు ఎంపీడీవో రామకృష్ణ నాయక్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. విబి జీరామ్ జి లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాలని చైర్మన్ గారికి వైస్ చైర్మన్ కు వివరించారు. వారు సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, పిఎసిఎస్ నూతన డైరెక్టర్లు అలాగే విబి జీరామ్ జి ఉద్యోగస్తులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృపాలాభిషేకం



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ రైతు భరోసా గత తొమ్మిది రోజుల నుంచి రైతుల ఖాతాలో తొమ్మిది వేల కోట్ల నిధులు ప్రతి రైతుకు ఎకరాకు 6000 చొప్పున జమ కావడం జరిగిందని, దానిని దృష్టిలో ఉంచుకొని వారి చిత్రపటాలకు పాలాభిషేకం జరిగిందని అధ్యక్షులు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమని, సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి కుల్కచర్ల మండలం రైతులు నాయకులు ధన్యవాదాలు తెలిపారు. సమయానికి పంట పెట్టుబడి సహాయం ఇందిరమ్మ రైతు భరోసా ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ భీమిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పాంబండా ఆలయ కమిటీ చైర్మన్ మైపాల్ రెడ్డి, ఘనాపూర్ శ్రీను, సర్పంచులు చంద్రబాబు గడ్డం వెంకటయ్య అడ్వకేట్ నర్సింహులు రాంపూర్ సర్పంచ్ తిరుపతయ్య మడుగు శ్రీను సంతోష్ తులసిరామ్ కామన్ పల్లి సర్పంచ్ వెంకటయ్య దేవిచ నాయకులు సీతారాం, భరత్ నాయక్ పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ సెల్మిల్ల ఆనందం మానెమ్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయ్యల గారి కృష్ణయ్య, కొమ్ము శ్రీను అమృతయ్య ప్రకాష్ ఆంజనేయులు రామచంద్రయ్య సాయిలు వెంకట రాములు సురేష్ నాగేరి భీమయ్య, గోపాల్ నాయక్, బొడ్డే చిన్న వెంకటయ్య, రాఘవేందర్ శ్రీనివాస్ బర్ల నర్సింలు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ కు ఘన నివాళులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మాజీ ముఖ్యమంత్రి, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా అల్మాస్గూడలోని వైఎస్ఆర్ పార్క్ వద్ద ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు సహా ప్రతి వర్గం ప్రజల సంక్షేమం కోసం అనేక చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశేష సేవలు అందించిన మహానేత అని కొనియాడారు. ఆయన భౌతికంగా మన మధ్య లేక 16 సంవత్సరాలు గడిచినా, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉండటం ఆయన ప్రజాసేవకు నిదర్శనమని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రగతి కోసం కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ బండారు సత్యనారాయణ హాజరుకాగా, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, బోయపల్లి వెంకట రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, వినోద్ నాయక్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, వైఎస్ఆర్ అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి

### పిఎసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్

**క్రైం మిర్రర్ కుల్కచర్ల:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మన్ బొలుసని భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బుధవారం రాజశేఖర్ రెడ్డి జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి రాజశేఖర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వారు చేసిన అభివృద్ధి ఇప్పటికీ కనిపిస్తున్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో ఆయన రైతుల గురించి పేద ప్రజల గురించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి అభివృద్ధి పరచాలని వారు తెలిపారు, ముఖ్యంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పేద విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్ మెంట్ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఇంకా ఎన్నో పథకాలు తీసుకువచ్చి పేద ప్రజలకు ఎంతో సేవ చేశారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్, డైరెక్టర్ సెల్మిల్ల ఆనందం గొల్ల మానెమ్మ, సర్పంచులు గడ్డం వెంకటయ్య, రామ్ రెడ్డి పల్లి సర్పంచ్ నర్సింలు అడ్వకేట్, వార్డ్ మెంబర్ మోత్కూరు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్ మాణేయ్య తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.